RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక


సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 261 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 28, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగండి

- కాపీ కొట్టేవారు ఎప్పటికీ జీవితంలో నెగ్గలేదు
- తల్లిదండ్రుల ఆశలు ఎలాగూ ఉంటాయి
- పరీక్షా పే చర్చా కార్యక్రమంలో మోడీ




న్యూఢిల్లీ,జనవరి27(ప్రజామంటలు): క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌లో తమ దృష్టి బాల్‌ను ఎదుర్కోవడంపైనే సారించాలని ప్రదాని మోడీ విద్యార్థులకు సూచించారు. స్టేడియంలో ప్రేక్షకులు ఫోర్లు, సిక్సర్లు బాదాలని ఆశిస్తారని, కానీ బ్యాట్స్‌మెన్ తను ఎదుర్కోబోయే బాల్ గురించి మాత్రమే ఆలోచిస్తాడని అన్నారు. 'పరీక్షా పే చర్చ' తనకు కూడా పరీక్షేనని.. కోట్లాది మంది విద్యార్థులు తన పరీక్షకు హాజరవుతున్నారని ప్రధాని మోడీ అన్నారు. పరీక్షా పే చర్చ 2023 కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ తల్కతోరా స్టేడియంలో మిగతా... 2లో

# తెలంగాణ అధికార పార్టీ క్షేత్ర స్థాయిలో రాజీనామాలు ఎందుకు?

## అధికార పార్టీకి సిట్టింగ్ ఎమ్మెల్యేలే గండంగా మారారా?

## ఇది కొందరి ఎదుగుదలపై అక్కసు రాజకీయమా?




(సిరిసిల్ల రాజా విక్రాంత్ శర్మ)

హైదరాబాద్ జనవరి 27 (ప్రజా మంటలు బ్యూరో): తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతుంటే అధికార పార్టీ బారాస లో నియోజక వర్గ స్థాయిలో అవిశ్వాస, రాజీనామాల పర్వం తలకు మించిన భారం కానుందా తిరిగి అంటే, అవుననే ప్రస్తుత రాజకీయ పరిణామాలు తెలుపుతున్నాయి. ఒక పక్క కెసిఆర్ సార్ జాతీయ స్థాయిలో పార్టీని, ప్రభుత్వాన్ని నిలబెట్టాలని కాలికి బలపం కట్టుకుని తిరుగుతుంటే, రాష్ట్రంలో నియోజక వర్గ స్థాయిలో అధికార పార్టీ రాజకీయ నేతల మధ్య ఆధిపత్య పోరో లేదా ఇతర అక్కసో, అసంతృప్తి లుకలుకలు బిగ్గరగా వెలువడుతు, అధికార పార్టీ కి ఒక రకమైన ఇబ్బంది వాతావరణం ఏర్పడుతుంది.

జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్లలో పెరిగిన అసంతృప్తి, అవిశ్వాసం నోటీస్ రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలలో ఇతర నాయకులను ఉలిక్కిపడేట్లు చేసింది. అసంతృప్తి కౌన్సిలర్లను సముదాయాణించడానికి జిల్లా పార్టీ అద్యక్షులు,ఒక ఎమ్మెల్సీ చేసిన ప్రయత్నంలో స్థానికి ఎమ్మెల్యే సహాయనిరాకరణ ధోరణి, చైర్పర్సన్ అకస్మాత్ రాజీనామా, భారసలో జరుగుతున్నా అష్టట పోరుకు అద్దం పడుతుంది. ఎమ్మెల్యేలే కొన్ని చోట్ల అసమ్మతి రాగాలను పెంచి పోషిస్తున్నారనే వాదనకు జగిత్యాల ఉదంతం అద్దంపడుతుందనే ప్రచారం కొనసాగుతుంది.

2014లో పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి జిల్లా, నియోజక వర్గ స్థాయి వరకు ఎమ్మెల్యే లనే అనధికార బాస్ లాగా చేసి, పరిపాలనను చాలా సమర్ధవంతంగా చేయగలిగాని భావిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కు, ఆ ఎమ్మెల్యేలే భారం కానున్నారనే ప్రచారం కొనసాగుతుంది. బారాస కు ప్రస్తుత మూడో టర్మ్ ఎన్నికలలో ఆపాత వ్యూహమే ప్రతిబంధకం అవుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. గతంలో అందరూ సిట్టింగ్ లకు మళ్ళీ టిక్కట్లు ఇచ్చారు. మళ్ళీ ఇప్పుడు అసూత్రమే పాటిస్తానని మభ్యపెడుతున్నాడో లేదా నిజంగా పాతవారికే టిక్కట్టు ఇస్తాడో తెలియదు కానీ ఇప్పటి కొంతమంది ఎమ్మెల్యేల వల్ల పార్టీకి క్షేత్రస్థాయిలో నష్టం కలుగుతుందనే సమాచారం మాత్రం అధినేత దగ్గర ఉంది. ఎమ్మెల్యే ల అత్యుత్సాహం లేదా వారి పెద్దరికం పోకడల వలన, పార్టీలోని కింది స్థాయి లోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో పదవులు అనుభవిస్తున్నవారిలో సైతం, గుర్తించలేని ఒక విధమైన అసహనం పార్టీ శ్రేణుల్లో పెరిగిపోయింది. దానికి ఎన్నో తార్కాణాలు, ఉదాహారణాలు కనబడుతాయి. మొన్న ఖమ్మం భారీ బహిరంగ సభలో స్థానిక జెడ్పీ కనకయ్య గైర్హాజరు, అలాగే మాజీ ఎంపీ పొంగులేటి కూడా స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ల పై అసహనం వ్యక్తపరిచడం అక్కడి పార్టీ పరిస్థితిని తెలుపుతుంది. తుమల నాగేశ్వర్ రావును దగ్గరికి తీసుకొన్నట్లు కనబడుతున్నా, అది దురాష్ట్ర కౌగిలో, శ్రీకృష్ణ ఆలింగనం అర్ధం కాక తలలు పట్టుకొంటున్నారు.

గాట్ డిసెంబర్ నెలలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా " వాంకిడి " మండలానికి చెందిన 18 మంది ఆదివాసీ సర్పంచ్ లు మూకుమ్మడి రాజీనామాకు పూనుకున్నారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి విధేయులుగా ఉన్నప్పటికీ వారి మిగతా... 2లో





# ఈ చైర్పర్సన్ ఉంటే మేమంతా రాజీనామా చేస్తాం...

- వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్
- మరింత ముదిరిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ వివాదం
- అధిష్టానాన్ని కులువనున్న బోగ శ్రావణి
- ఎమ్మెల్సీ రమణ, పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు ల రాయభారం విఫలమేనా ?
- అసంతృప్త కౌన్సిలర్లను వెనుక నుండి నడిపే నాయకులు ఎవరు ?
- పార్టీ పట్టణాధ్యక్షుని సముదాయింపు వృదానేనా ?



జగిత్యాల జనవరి 27 (ప్రజా మంటలు): జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్‌కు కౌన్సిలర్లకు మధ్య రోజు రోజుకూ అంతరం పెరిగిపోతుంది. జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, అధిష్టానం దూతగా వచ్చిన ఎమ్మెల్సీ రమణల సయోధ్య మంతనాలు, సమావేశాలు ఫలిస్తున్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక విలేఖరులకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూతో ఈ వివాదం మరింత ముదురుతున్నట్లుగా కనబడుతుంది. శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ ఇంట్లో కౌన్సిలర్లు అందరూ సమావేశం ఐన తరువాత విలేఖరుళ్ళతో మాట్లాడుతూ, తమ సమస్యలను అన్నిటిని వివరించామని, అసలు వివాదానికి కారణాలను కూడా చెప్పామని, నిర్ణయం అంతా అధిష్టానానికే వదిలేస్తున్నామని, అధిష్టానం నిర్ణయమే మాకు శిరోధార్యం అని చెప్పారు.

ఎమ్మెల్సీ రమణ ఇంట్లో చెప్పిన దానికి, వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ చెప్పినది పూర్తిగా వ్యతిరేకంగా ఉంది. ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడైన వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, ఇంత దూరం వచ్చాక, ఇన్ని ఆరోపణలు, వివాదాలు చెలరేగిన తరువాత, మళ్ళీ ఆమె నాయకత్వంలో కొనసాగడం కష్టమని, మిగతా... 2లో



# డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం

- మూలాలను కనుగొని ముందుకు
- అధికారులతో సమీక్షలో డిజిపి అంజనీకుమార్

హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు): రాష్ట్రంలో డ్రగ్స్ రవాణా, వాడకంపై ఉక్కుపాదం మోపుతామని రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. డ్రగ్స్ మిగతా... 2లో



# ఒడిషాలో బిఆర్ఎస్‌కు భారీ మద్దతు

- బిఆర్ఎస్‌లో చేరిన ఒడిషా మాజీ సిఎం గిరిజదర్ గమాంగ్
- ఆయనతో పాటు పలువురు మాజీ ఎంపిలు, మంత్రుల చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన సిఎం కెసిఆర్
- మహాన్ భారత్ నిర్మిద్దామని ప్రజలకు పిలుపు
- రైతులు నాగలి పట్టడమే కాదు..దేశం తలరాత మార్చాలని వినతి

హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు): బిఆర్ఎస్ ఒడిషాలో ఖాతా తెరిచింది. ఆ రాష్ట్ర మాజీ సిఎం గిరిధర్ గమాంగ్ తదితరులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రగతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సిఎం కెసిఆర్ మాట్లాడారు. రాజకీయాల్లో మార్పు రావాల్సి ఉందని, ఎన్నికల్లో ప్రజలు గెలవాల్సి ఉందన్నారు. దేశంలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా మహాన్ భారత్ నిర్మిద్దాం అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపునిచ్చారు. సకల మానవాళి సంక్షేమమే బీఆర్ఎస్ స్వప్నం అని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ కోసమే బీఆర్ఎస్ ఆవిర్భవిం చిందని తేల్చిచెప్పారు. ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ ప్రసంగించారు. దేశ భవిష్యత్‌ను మార్చే సంకల్పంతోనే బీఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించాం. ఈ మహా సంగ్రామంలోకలిసి వస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రజలకు స్వాగతం అన్నారు. నవ నిర్మాణ్ కృషక్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్ పార్టీలో చేరడం సంతోషకరం అన్నారు. ఎంత దూరం నుంచి వ్యయప్రయాసాల కోర్చి వచ్చిన వారందరికి కేసీఆర్ స్వాగతం తెలిపారు. దేశంలోని క్రియాశీల నాయకుల్లో గమాంగ్ ఒకరు. రైతుల తరపున గమాంగ్ అనేక కార్యక్రమాలు చేపట్టారు. గమాంగ్ రాజకీయ జీవితం మచ్చలేనిది. గమాంగ్ చేరిక నాకు వెయ్యి ఏనుగుల బలం లాంటిది అని కేసీఆర్ పేర్కొన్నారు. అమెరికా, చైనా అభివృద్ధి చెందిన దేశాల కంటే వనరులు ఎక్కువ ఉన్నాయి. కానీ మన దేశం అభివృద్ధి చెందడం లేదు. భారత్ తన లక్ష్యాన్ని మరిచిందని పేర్కొన్నారు. దేశ యువత అమెరికా వెళ్లేందుకు తహతహలాడుతున్నారు. అమెరికా గ్రీన్ కార్డు వస్తే సంబురాలు చేసుకుంటున్నారు. దేశంలో సరిపడా నీళ్లున్నా పొలాలకు మళ్లవు, సరిపడా కరెంట్ ఉన్నా చీకట్లు తొలగవు. ప్రభుత్వాలు మారినా రైతులు, కార్మికుల పరిస్థితి మారలేదు. దేశంలో గుణాత్మక మార్పు రావాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలవడమే నాయకులకు లక్ష్యంగా మారిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఏదో రకంగా ఓట్లు సంపాదించుకోవడమే రివాజుగా మారింది. స్వాతంత్ర్యం ఇచ్చి 75 ఏండ్లు అవుతున్నప్పటికీ తాగడానికి నీళ్లు ఇవ్వట్లేదు. ఒడిశా మహానదిలో ఎంత శాతం నీళ్లను వాడుకుంటున్నా. ఈ 75 ఏండ్లలో మనం ఏం సాధించినట్టు? జాతి, ధర్మం పేరు చెప్పి గెలిచే వారు ఏం చేస్తారు? పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు.. కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వరని మండిపడ్డారు కేసీఆర్. రైతులు దేశ రాజధాని సరిహద్దుల్లో 13 నెలల ఉద్యమం ఎందుకు చేశారు. ఇప్పటికీ రైతులకు ఒక భరోసా ఇవ్వలేకపోయింది కేంద్రం. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకున్నది బీఆర్ఎస్. మిగతా... 2లో



# షర్మిల పాదయాత్రకు కండిషన్స్

- షరతులతో వరంగల్ పోలీసుల అనుమతి

వరంగల్,జనవరి27(ప్రజామంటలు): వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పాదయాత్రకు పోలీసులు కండీషన్లతో కూడిన అనుమతినిచ్చారు. 14 కండిషన్లతో అనుమతి ఇచ్చారు. ఎక్కడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. మిగతా... 2లో



## మరో 2,391 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి

- ట్వీట్ చేసిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు మరో శుభవార్త వినిపించింది. మరో 2,391 పోస్టుల భర్తీకి మిగతా... 2లో




# అధికారులు సేవా దృక్పథంతో పనిచేయాలి

- సత్యానారాయణ వీడ్కోలు సభలో మంత్రి గంగుల

కరీంనగర్,జనవరి27(ప్రజామంటలు): ప్రభుత్వ అధికారులు ఆధిపత్యంతో కాకుండా మానవతా దృక్పథంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ గా బదిలీపై వెళుతున్న వి సత్యనారాయణకు వీడ్కోలు, నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బారాయుడుకు మిగతా... 2లో

## ప్రజానాడి






## నిజామాబాద్‌లో నేడు కెటిఆర్ పర్యటన

- కళాభారతికి శంకుస్థాపనకు సర్వం సిద్ధం

నిజామాబాద్,జనవరి27(ప్రజామంటలు): ముఖ్యమంత్రి కెటిఆర్ శనివారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించ నున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 28వ తేదీన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా కళాభారతికిశంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే కూల్చేసిన పాత కలెక్టరేట్ భవన సమీపంలోనే ఉదయం 11గంటలకు శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో కళాభారతి ఆడిటోరియం మిగతా... 2లో

## కెసిఆర్ కుటుంబపాలన అంతం కావాలి

- విజయశాంతి ఉద్యమం పోరాటం స్పూర్తిదాయకం
- రాములమ్మ 25 ఏళ్ల పోరాటంపై పుస్తకావిష్కరణలో బండి

హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు): రాష్ట్రంలో కుటుంబపాలన అంతం కోసం విజయశాంతి పోరాడుతు న్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. మిగతా... 2లో





# దొడ్డిదారిన టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు

- సచివాలయం వేదికగా బదిలీల ప్రక్రియ
- ఆందోళనకు దిగిన ఉపాధ్యాయ సంఘాలు

హైదరాబాద్,జనవరి27: ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన చర్చలలో పారదర్శకంగా బదిలీలు చేస్తామని చెప్పిన రాష్ట్ర విద్యాశాఖ పారదర్శకతకు పాతరేసి పైరవీ బదిలీలకు తెరతీస్తే ఎలా అని ఉపాధ్యాయులు ప్రశ్నించారు. మిగతా... 2లో

# ఈ చైర్పర్సన్ ఉంటే మేమంతా రాజీనామా చేస్తాం...

(మొదటి పేజీ తరువాయి)
ఆమెనే అధిష్టానం కొనసాగించాలని నిర్ణయిస్తే, తామంతా మూకుమ్మడి రాజీనామాలు చేయడానికి కూడా సిద్ధమే అని స్పష్టంగా ప్రకటించారు. చైర్పర్సన్ ఒక టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూ లో మళ్ళీ అధిష్టాన వర్గం కోరితే, చైర్పర్సన్ గా కొంసాగడానికి ఇష్టమే అన్న రీతిలో చెప్పారని, కానీ మేము దాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా లేమని గోలీ శ్రీనివాస్ ప్రకటించడం జగిత్యాల పార్టీ నాయకులనే కాకుండా, పార్టీ శ్రేయస్సు కోరుకొనే కౌన్సిలర్లందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.

**పద్మశాలి సామాజిక వర్గానికి ఇక పదువులు అక్కర్లేదనే ప్రచారం**

గోలి శ్రీనివాస్ ప్రకటన వెనుక ఉన్న ఆ అదృశ్య హస్తం ఎవరిదనే ప్రశ్న, ఇప్పుడు కౌన్సిలర్లలో చర్చకు వస్తుంది. ఎమ్మెల్యే తో సహా అందరూ అధిష్టాన వర్గం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రకటించిన కొద్ది గంటలలోనే, గోలి శ్రీనివాస్ మూకుమ్మడి రాజీనామాల విషయం ఎత్తడం, ముందస్తు ప్రణాళికలో భాగంగానే కొంత మంది కౌన్సిలరు చూప్పుకొంటున్నారు. చైర్పర్సన్ రాజీనామా చేసి నాలుగు రోజులైనా, అధిష్టానం ఏ నిర్ణాయం తీసుకోకపోవడాన్ని గోలి శ్రీనివాస్ ఆక్షేపించారు. ఒక వేళ, చైర్పసన్ రాజీనామాను ఆమోదించినా, వెంటనే కొత్త చైర్పర్సన్ ఎన్నిక జరపకుండా, వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ నే ఓ ఆరు, ఏడు నెలలపాటైనా కొనసాగిస్తారనే ప్రచారం జరిగినా, పార్టీ నాయకత్వం ఈ విషయాన్ని అంతగా పట్టించుకోలేదు. కానీ ఒక సామాజిక వర్గం ఈ ప్రచారానికి ఊపిస్తుంది. ఒక వేళ కొత్త ఛైర్మన్ ను ఎన్నుకోవాలన్నా, నలుగురు అభ్యర్థులు రంగంలో ఉండడం, పట్టణంలో పెద్ద సామాజిక వర్గం అయిన పద్మశాలిలను దూరం చేసుకోవడం పార్టీ అధినాయకత్వానికి ఇష్టంలేదు. ఇప్పటికే జిల్లాపరిషత్ చైర్పర్సన్ పదవి మున్నూరు కాపు వర్గానికి ఇచ్చారు.

మున్నూరు కాపు నియోజక వర్గం నుండి, పద్మశాలి సామాజిక వర్గం నుండి దాదాపు సమానమైన సంఖ్యలో కౌన్సిలర్లు ఉన్నారు. బండారు రజని, సమిళ్ళ వాణి ముందు నుండి చైర్పర్సన్ పదవిని ఆశించారు. అలాగే ఆడువాల జ్యోతి కూడా మొదలు పోటీ పడినా, తన వర్గానికి చెందిన బోగ శ్రావణిని ఎన్నిక చేయడంతోమౌనం వహించారు. ఇప్పుడు పద్మశాలి వర్గానికి చెందిన నాయకుడు రమణ ను పార్టీలోకి తీసుకొని, ఎమ్మెల్సీ ఇవ్వడంతో, జగిత్యాల పట్టణంలోనే కాకుద్నా రాష్ట్రమంతా పద్మశాలి వర్గం భారస తో ఉంటుందని, జగిత్యాల పట్టణం లో మార్పులు చేర్పులు జరిగినా పెద్ద తేడాలు ఉండవని, అది రాబోయే ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపడానికి అవకాశం లేదనే ప్రచారం కూడా జరుగుతుంది. వీరికి తోడు కొత్తగా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వల్లెపు రేణుకా కూడా రాంగంలోకి దిగి, రాష్ట్రంలో తమకు ఎలాంటి పదవులు లేవని, అనుకోకుండా వచ్చిన ఈ అవకాశం తనకే ఇవ్వాలని కోరుతుంది.

ఈనాటి పరిణామాలను విశ్లేషిస్తే, ఒక వైపు రాయికల్ మున్సిపాల్ ఛైర్మన్, పద్మశాలి సామాజికవరగానికి చెందిన మోర హంమాండ్లు జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పత్రికాసమావేశం పెట్టి మరి శ్రావణికి ఎమ్మెల్యే ఎలాంటి అన్యాయం చేయలేదని, నియోజకవర్గం లోని రెండు ఛైర్మన్ పదవులలో, రెండింటినీ పద్మశాలి వర్గానికే పార్టీ కేటాయించడంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాత్ర ఉందని ప్రకటించారు. మరో వైపు వైచైర్మన్ ఓలి శ్రీనివాస్ మూకుమ్మడి రాజీనామాలు అంటూ ప్రకటించడం చూస్తుంటే, పార్టీలోని ఒక వర్గం బోగ శ్రావణితో తాడోపేడో తేల్చికోవాడానికే సిద్ధం అయినట్లు భావించ వచ్చు.

**పార్టీ పట్టణాధ్యక్షుని సముదాయింపు వృదానేనా ?**

మిత్రుని కోడలు, తమ కూతురులా భావించామని, ఆమె ఎంతో చక్కగా మాట్లాడగల నాయకురాయిగా బోగ శ్రావణి ని నేను, ఎమ్మెల్యే సంజయ్ మొదటినుండి ఆదరించాం. ఏవో పార్టీ సభ్యులలో సమస్యలు ఉంటే, కుటుంభ సంస్యగా భావించి పరిష్కరిద్దామని ప్రయత్నిస్తున్నామని పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీష్ తెలిపారు. జరిగింది ఏదో జరిగింది అందరం కలిసి ఉందామనే చెపుతున్నాను. విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, జరిగింది మరిచిపోయి, అందరం కలిసి పార్టీని ముందుకు నడిపిద్దామనే లక్ష్యంతోనే ఉన్నామని పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీష్, ఎమ్మెల్సీ రమణ ఇంట్లో జరిగిన కౌన్సిలర్ల సమావేశానతరం ప్రకటించాడు. కానీ గంటల్లోనే దీన్ని వ్యర్తిరేకిస్తూ మరో ప్రకటన రావడం పార్టీ వర్గాలను, నాయకులను ఆశ్చర్యానికి గురి చేసింది

**అధిష్ఠానాన్ని కలువనున్న బోగ శ్రావణి**

ఇదిలా ఉండగా, పదవికి మాత్రమే రాజీనామా చేసినట్లు ప్రకటించిన బోగ శ్రావణి, ఇంకా పార్టీలోనే ఉంటానని, మళ్ళీ పారీ కోరితే ఆ విషయాన్ని ఆతరువాత మాట్లాడుతానని చెప్పడం మాత్రం కొంత మండి కౌన్సిలర్లకు నచ్చలేదనే విషయం స్పష్టం అవుతుంది. అలాగే బోగ శ్రావణి ఒకటి రెండు రోజులలో మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును, తనకుచైర్పర్సన్ పదవి రావడంలో కీలక పాత్రపోషించిన ఎమ్మెల్సీ కవితను కల్వడానికి హైదారాబాద్ వెళ్తున్నట్లు, వారికి అధిష్టాన వర్గం నుండి ఈ మేరకు సమాచారం అందినట్లు తెలుస్తుంది. అధిష్టాన వర్గం బోగ శ్రావణి వాదన వినడానికి అనుకూలంగా ఉన్నందునే, ఈ రోజు అకస్మాత్ గా వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ పత్రికా సమావేశంలో మూకుమ్మడి రాజీనామాల ప్రకటన చేసినట్లుగా భావిస్తున్నారు.

## తెలంగాణ అధికార పార్టీ క్షేత్ర స్థాయిలో
# రాజీనామాలు ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)
వారికి సరియైన గుర్తింపు, స్థానిక స్థాయిలో ఉండడం లేదని, అన్నీ తానై నియోజక వర్గ స్థాయిలో చూసుకోవాల్సిన ఎమ్మెల్యేనే వారిపట్ల తక్కువ భావనతో ఉండడం, అలాగే వ్యతిరేక వర్గాలను రెచ్చగొట్టడం, మోతాలు కట్టడంలో ప్రముఖంగా ఎమ్మెల్యే పాత్ర ఉండడం దిగ్భ్రాంతిని కలిగి స్తుంది. అనేక నియోజకవర్గాలలో ద్వితీయ శ్రేణి నాయకులలో ఎమ్మెల్యేల తీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. అసంతృప్తి తో ఒకరు తర్వాత ఒకరుగా ఈ రాజీనామాల పర్వం రాష్ట్రంలో కొనసాగుతోంది. మరికొందరు సమయం కొరకు వేచి చూస్తున్నారు. ఎన్నికలకు ముందు ఈ అసంతృప్తులు ప్రక్క పార్టీల వైపు చూడవచనే ప్రచారం, విస్తృత స్థాయిలో రాష్ట్రంలో చక్కర్లు కొడుతుంది.
ప్రజా బాహుళ్యలో ద్వితీయ శ్రేణి నాయకుల మైన మా పనితనం పట్ల ఏర్పడే నమ్మకాలు, ప్రజలలో మంచి పేరును తెచ్చుకోవడం పట్ల, ఎమ్మెల్యేలు వారి ఎదుగుదల పై అక్కసుతో ఉన్నారని వారు వాపోతున్నారు. ఎమ్మెల్యేలు కావాలనే వారిపట్ల పూర్తి స్థాయి వివక్ష మరియు నియంతల్లా వ్యవహరిస్తున్నారు అంటూ అసంతృప్తులు పిర్యాదులు చేస్తున్నారు. అయితే ఈ విషయంలో కేవలం స్థానిక ఎమ్మెల్యే లను మాత్రమే తప్పు పట్టే అవకాశం లేదు, ప్రత్యర్థి పార్టీలు చూపే ఆశపై లోపాయికారీ ఒప్పందాలుగా కూడా కేడర్ లో ఈ రకమైన అస్థిర పరిస్థితులు సహజంగా ఏర్పరుస్తూ, బట్ట కాల్చి మీద వేసే చందంగా మారుస్తున్నారనేది పార్టీ నాయకులు అధిష్టానానికి చేరవేస్తున్న సమాచారం కూడా కొంత వరకు నిజమే కావచ్చు.
అయితే ఆ నలుగురు (కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత), క్షేత్ర స్థాయి సమాచారం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూన్నప్పటికి, ఎక్కడో బయటపడని ఆగాధం పార్టీకి బీటలు ఏర్పడేలా చేస్తుంది. ఇలాంటి పరిస్థితులు ఏర్పడిన ప్రతీసారీ ఎప్పటికప్పుడు ఒకడు పోతే ఏంటి? ఇంకెంతో మందిని తయారు చేసుకోగలం అనే సందేశాలు ఇస్తూ, పార్టీ అధినాయకత్వం నెగ్గుకొస్తున్న దాఖాలు ఉన్నాయి. కానీ ఈ ధోరణి, ఒక రకంగా కేడర్ లో నిరుత్సాహాన్ని పెంచుతుంది. అవకాశం కోసం ఎదురుచూస్తున్న తరుణం లో ప్రతిపక్షాలకు ఈలాంటి విషయాల వలన అధికార పార్టీ ప్రత్యక్షంగా నే పెంచి పోషిస్తుందనేది పార్టీని బలపరిచే వారి అభిప్రాయం.
నిరుడు పత్రికల ముఖంగా అందరూ సిట్టింగ్ ఎమ్మెల్యే లకే ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యే టికెట్ అని కెసిఆర్ బహిరంగంగానే ప్రకైంచారు. ఇది ఒక రకంగా పని తీరు బాగాలని, అసమర్థ నాయకులు టిక్కట్టు రాదని వేరే పారీలో ద్భి వేసుకొనే ప్రక్రియను ఆపడానికి కెసిఆర్ చేసిన యత్నం అనే ప్రచారం కూడా ఉంది. చివరి క్షణం వరకు వారిని ఇతర పార్తైలలోకి వెళ్లకుండా ఆపదని పార్టీ చేస్తున్న ప్రయత్నంగా కూడా చెప్పుకొంటున్నారు. ఈ తరుణంలో బూతు స్థాయిలో అధికార బారాస అధినేతలు రాజకీయ పరమైన సంస్కరణలు చేసుకోవాల్సిన అత్యవసరం ఎంతైనా ఉంది లేదా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకుల హితవు.
ఏది ఏమైనప్పటికీ దేశ స్థాయిలో తెలంగాణ మోడల్ ను తీసుకోద్దాము అనే ముఖ్యమంత్రి సంకల్పం కు, ఈ అసంతృప్తులు, రాజీనామాలు, అవిశ్వాసాలు, ప్రతి బందకంగా మారనున్నాయనే ప్రచారం కొనసాగుతుంది. మ్ందు ఇంట గెలిచి రచ్చ గెలువు అని ప్రతిపక్షాలు బోధించే పరిస్థితులు తెరాస తెచ్చుకొరాదని పార్టీ తస్మదీయులు భావిస్తున్నారు. రాష్ట్రంలోనే కాదు పార్టీలో అస్థిర పరిస్థితులు సహజంగా పెరగకుండా, దిద్దుబాటు చర్యలకు తక్షణమే అధినాయకత్వం ఉపక్రమించాలనేది ప్రతీ ఒక్క అధికార పార్టీ కార్యకర్త ఆశ.

**– సిరిసిల్ల రాజా విక్రాంత్ శర్మ.**
**9963349493.**

# ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగండి

(మొదటి పేజీ తరువాయి)
విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల నుంచి ఆశించడం సహజమే.. కానీ స్టేటస్ కోసం వారిని ఒత్తడి చేయొద్దని సూచించారు. రాజకీయాల్లో తమక్కూడా ఒత్తిడి ఉంటుందని, కానీ ఆ ఒత్తిడితో మీ సామర్థ్యాలను తక్కువ అంచనా వేయొద్దని విద్యార్థులకు చెప్పారు. జీవితంలో టైం మేనేజ్మెంట్ అత్యంత ప్రధానమని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ తల్లులు ఇంట్లో ఎలా టైం మేనేజ్ చేస్తూ... పనులు నిర్వర్తిస్తారో గమనించాలని విద్యార్థులకు సూచించారు. ఒత్తిడిలో ఉండకండి.. ఒత్తిడిలో ఆలోచించకండి.. ముందు విశ్లేషించండి, పని చేయండి.. మీరు ఆశించిన దాన్ని సాధించేవరకు మీ వంతు కృషి చేయండని మోడీ సూచించారు. ఇక పరీక్షల్లో కాపీ కొట్టడంపైనా ప్రధాని మోడీ మాట్లాడారు.
కాపీ చేస్తే ఒక్కసారి, లేదా రెండు సార్లు పరీక్షలో నెగ్గొచ్చు, కానీ జీవితాన్ని నెగ్గలేరని చెప్పారు. షార్ట్కట్ను ఎప్పుడూ తీసుకోవద్దని, విద్యార్థులు కష్టపడి జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఒత్తిడిని మోడీ క్రికెట్ తో పోల్చారు. క్రికెట్ మైదానంలో ఉన్న బ్యాటర్.. ఆడియెన్స్ అరుపులను పట్టించుకోకుండా అతనికి ఎదురుగా వస్తున్న బంతిపైన్ ఫోకస్ చేస్తాడన్నారు. అదే విధంగా విద్యార్థులు కూడా ఒత్తిడిని పక్కనబెట్టి, చదువుపై దృష్టి సారించాలని చెప్పారు.

## మరో 2,391 పోస్టుల భర్తీకి
# ఆర్థిక శాఖ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్రావు ట్వీట్ చేశారు. ఈ ఖాళీ పోస్టులను టీఎస్ పీఎస్సీ, మెడికల్ హెల్త్ బోర్డు, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థ భర్తీ చేయనుంది. బీసీ గురుకులాల్లో మొత్తం 1,499 పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రిన్సిపాల్ పోస్టులు 10, డిగ్రీ లెక్చరర్స్ 480, జూనియర్ లెక్చరర్స్ 185, పీజీటీ 235, టీజీటీ 324 పోస్టులను భర్తీ చేయనున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 166 పోస్టుల భర్తీకి అనుమతి ఆర్థిక శాఖ ఇచ్చింది.

# అధికారులు సేవా దృక్పథంతో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)
స్వాగతం పలుకుతూ శుక్రవారం కరీంనగర్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాన్య మానవునికి న్యాయం జరగాలని తెలిపారు. ప్రజలకు సేవలందించడమే ప్రథమ కర్తవ్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్కు ఇష్టమైన జిల్లా కరీంనగర్ పేరును చరిత్రలో నిలిచేలా అధికారులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. బదిలీపై వెళ్లిన వారికి గౌరవంగా వీడ్కోలు పలకడం,కొత్తగా వచ్చిన వారికి స్వాగతం పలకడం మంచి సంప్రదాయమని అన్నారు.సీపీగా అన్ని వర్గాల మన్ననలు పొందిన కొద్దిమందిలో సత్యనారాయణ ఒకరని కొనియాడారు. కరీంనగర్లో పని చేసిన అనుభవం ఉన్న అధికారులు క్వాలిటీ గా పని చేస్తారనే పేరు ఉందని, ఆ నమ్మకాన్ని నిజం చేయాలని అన్నారు. మొదటి సారి కరోనా కేసులు కరీంనగర్ లో నమోదు కావడంతో దేశం అంత కరీంనగర్ వైపు చూశారని అన్నారు. ఆ సమయంలో పోలీసుల సహకారం మరువలేనిదని మంత్రి పేర్కొన్నారు.

# దొడ్డిదారిన టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటివరకు సెక్రెటరియేట్ వేదికగా 140 అక్రమ బదిలీలు జరిగాయని అన్నారు. పైరవీ బదిలీలు ఆపాకపోతే జిల్లా వ్యాప్తంగా అన్యాయానికి గురైన ఉపాధ్యాయులందరం ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సెక్రెటరియేట్ వేదికగా రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల అక్రమ బదిలీలు,అక్రమ ప్రమోషన్స్ నిలిపివేయాలని ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. ఎల్బీ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ బదిలీలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన టీచర్స్.. అక్రమ బదిలీలకు ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు. సాధారణ బదిలీలకు ముందు ఇలా చెయ్యడం అన్యాయమని.. దొడ్డి దారి బదిలీలను ఖండించారు. ఈ విధమైన బదిలీలు చేయడం ద్వారా ఎన్నో ఏండ్లుగా సాధారణ బదిలీల కొరకు ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు తీరని నష్టం, అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. వెంటనే ఈ దొడ్డిదారి అక్రమ బదిలీలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్బీ నగర్ లోని జిల్లా పరిషత్ స్కూల్ లో ప్రమోషన్స్ కోసం సర్టిఫికేషన్స్ వేరిఫికేషన్స్ జరుగుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు.

## కెసిఆర్ చొరవతోనే
# ఆర్టీసీకి లాభాలు

**నూతన బస్సులను ప్రారంభించిన మండలి చైర్మన్ గుత్తా**

**మిర్యాలగూడ,జనవరి27(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే ఆర్టీసీ లాభాల పట్టిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడ డివిజన్ ఆర్టీసీ డిపోలో 21 నూతన బస్సులను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులకు గతంలో ఎలాంటి వసతులు ఉండేవి కాదు. కానీ ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆర్టీసీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో లాభాల్లో ఉన్న డిపోల్లో మన మిర్యాలగూడ మూడో స్థానంలో ఉందన్నారు. సంస్థ అభివృద్ధి కోసం బాగా కష్టపడి పని చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ప్రజలు వీలైనంత వరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు.

# ఒడిషాలో బిఆర్ఎస్కు భారీ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించండి.. దేశంలో నీళ్లు, కరెంట్ ఎందుకు రావో నేను చూస్తాను. మనసు పెట్టి పని చేస్తే ఏదైనా సాధ్యమే. తెలంగాణకు అందుకు సాక్ష్యం. తెలంగాణలో సాధ్యమైంది.. దేశమంతటా ఎందుకు సాధ్యం కాదు. తెలంగాణలో ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తున్నాం.. దేశమంతా ఎందుకు ఇవ్వలేం.



తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఆగిపోయాయి.. వలసలు వాపస్ వస్తున్నాయి. నేను చెప్పేది ధన్ కీ బాత్ కాదు.. మన్ కీ బాత్. కరెంట్కు దేశంలో కొదవ లేదు. 4 లక్షల మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉంది. అన్ని ధరలు పెంచుకుంటూ పోవాలి.. జనం జేబులు కొట్టేయాలనేదే కేంద్రం యావ. పేదోడి కడుపు కొట్టాలి.. ఉన్నోడి జేబులు నింపాలి.. దేశంలో నడుస్తున్నది ఇదే. రైతులు కూడా చట్టసభల్లోకి కూడా రావాలి. రైతులు నాగలి పట్టడమే కాదు.. రాజ్యాంగాన్ని నడిపే నాయకులుగా మారాల్సి ఉందిన కేసీఆర్ అన్నారు.
భారత్ రాష్ట్ర సమితికి దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తుంది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్లో గిరిధర్కు సీఎం కేసీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గిరిధర్తో పాటు 12 మంది మాజీ ఎమ్మెల్యేలు, నలుగురు మాజీ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్లో చేరిన వారిలో హేమ గమాంగ్, జయరాం పాంగీ, రామచంద్ర హన్స్డా, బృందావన్ మజ్హీ, నబీన్ నంద, రాధా దాస్, భగీరథి సేతి, మయదార్ జేనా ఉన్నారు. గిరిధర్ గమాంగ్ ఈ నెల 25న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ కూడా బీజేపీకి రాజీనామా చేశారు. 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఒడిశా రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ గిరిధర్ గమాంగ్కు ప్రత్యేకత ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గమాంగ్ సొంత రాష్ట్రం నుంచి 9 పర్యాయాలు పార్లమెంట్కు ఎన్నికయ్యారు. 1972 నుంచి 2004 దాకా వరుసగా కోరాపుట్, లక్ష్మీపూర్ స్థానాల నుంచి లోక్సభకు ఎన్నికయ్యారు. 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 వరకు సుమారు 10 నెలలపాటు ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహారశైలి నచ్చక 2015లో ఆయన బీజేపీలో చేరారు. కాగా, గిరిధర్ సతీమణి హేమ గమాంగ్ 1999లో ఎంపీగా వ్యవహరించారు.

# కెసిఆర్ కుటుంబపాలన అంతం కావాలి

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ ఉద్యమంలో ఆమె పోరాటం స్ఫూర్తిదాయకమని చెప్పారు. విజయశాంతి 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై రచించిన మన రాములమ్మ రాజకీయ ప్రస్థానం పుస్తకావిష్కరణలో ఆయన పాల్గొన్నారు. పార్లమెంట్లో తెలంగాణ కోసం కొట్లాడింది విజయ శాంతి మాత్రమే అని వ్యాఖ్యానించారు. బీజేపీలో మాత్రమే ప్రజా స్వామ్యం ఉందని.. కుటుంబ పార్టీలో ఉండదని విమర్శించారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగాలతో బీజేపీ నిర్మాణమైందన్నారు. సిద్ధాంతం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని.. పార్టీని వదిలివెళ్లిన నాయకులు తిరిగిరావాలని పిలుపునిచ్చారు. ఏ ఆశయాల కోసం తెలంగాణ సాధించుకున్నామో వాటిని సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ఒక విష సర్పం అని.. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బీజేపీ నేత విజయశాంతి సూచించారు. రాష్ట్రం రాంగ్ పర్సన్ చేతుల్లోకి వెళ్లిందని విజయశాంతి అన్నారు. కేసీఆర్కు మరోసారి అధికారమిస్తే రాష్ట్రంలో ప్రజలు బతకలేని పరిస్థితులు వస్తాయన్నారు. విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా మన రాములమ్మ రాజకీయ ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చుగ్, బండి సంజయ్, కిషన్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి సహా పలువురు పాల్గొన్నారు. కేసీఆర్కు అభద్రతాభావం ఎక్కువైందని విజయశాంతి అన్నారు. తాను కనబడొద్దని కేసీఆర్ అనుకున్నారని.. అందుకే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన రోజే తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు. అంతేకాకుండా ఎన్నికల్లో తనను ఓడగొట్టేందుకు కేసీఆర్ ప్రయత్నించారన్నారు. ఎన్ని బాధలు పడ్డా మనసులోనే దాచుకున్నట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయశాంతి డైనమిక్ లీడర్ అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి కొనియాడారు. ఆమె మాట ఇస్తే తప్పే మనిషి కాదన్నారు. పార్లమెంట్లో తెలంగాణ కోసం తమతో కలిసి విజయశాంతి పోరాడిందని గుర్తుచేసుకున్నారు. బీజేపీ బలోపేతం కృషి చేస్తోన్న విజయశాంతి రాజకీయాల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన అకాక్షించారు. 1998 జనవరి 26న రాజకీయాల్లోకి వచ్చిన విజయశాంతి మొదట్లో బీజేపీలో చేరారు.
ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడంతో బీజేపీ నుంచి తప్పుకుని 2005లో తల్లి తెలంగాణ పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నాలుగేళ్లకు తన పార్టీని టీఆర్ఎస్ లో కలిపేశారు. 2009 ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి, గెలిచి ఎంపీ అయ్యారు. కొన్ని ప్రతికూల పరిణామాలతో ఆమె టీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. 2014లో కాంగ్రెస్ లో చేరిన విజయశాంతి... అక్కడా ఇమడలేకపోయారు. 2020లో విజయశాంతి మళ్లీ బీజేపీ గూటికే చేరారు.

# క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం

**ప్రభుత్వ ఉద్యోగాల్లో రెండుశాతం రిజర్వేషన్**
**క్రీడా, పర్యాటక శాఖల మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్నగర్,జనవరి27(ప్రజామంటలు):** క్రీడల్లో రాణించే క్రీడాకారులకు రెండు శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక శాఖలమంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న విషపూరిత ప్రచారానికి యువత ఆకర్షితులు కాకుండా సరైన మార్గంలో నడవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రాధ్యానమిస్తుందని అన్నారు. మహబూబ్నగర్ జిల్లా క్రీడాస్టేడియం మైదానంలో తన తల్లితండ్రులు విరసనోళ్ల నారాయణ గౌడ్, శాంతమ్మ పేరుతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తుంచేందుకు గ్రామీణాస్థాయిలో క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్నాని వెల్లడించారు. జాతీయ అంతర్జాతీయ వేదికలపై పథకాలు సాధించే క్రీడాకారులకు నగదు పురస్కారాలను అందిస్తున్నామని ఆయన వివరించారు. క్రమశిక్షణ తో తమ



జీవితాల్ని చక్కదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మెగా జాబ్ మేళాను నిర్వహించి సుమారు 4500 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించామన్నారు.

## నిజామాబాద్లో నేడు
# కెటిఆర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)
నిర్మించనున్నది. కళాభారతి డిజైన్ను ఖరారు చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాలతో విభిన్న రకాల నమూనాలను రూపొందించగా తుది డిజైన్కు సీఎం ఆమోదం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వివరాలను వెల్లడించారు. భారీ నిర్మాణ శైలిలో కళాభారతి అత్యద్భుతంగా కనిపించేలా తీర్చిదిద్దను న్నారు. ఇందుకోసం రూ.50కోట్ల నిధులను వెచ్చించనున్నారు. సెప్టెంబర్ 5న నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి కెసిఆర్ వచ్చారు. ఈ సందర్భంగా ఎల్లమ్మగుట్ట పార్టీ కార్యాలయం నుంచి రోడ్డు మార్గంలో వెళ్తున్న క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పాత కలెక్టరేట్ పక్కనుంచే కాన్వాయ్ వెళ్తుండగా సీఎం పక్కనే ఉన్న జిల్లా ప్రజాప్రతినిధులు పాత కలెక్టరేట్ ఇదేనంటూ వివరించారు. ఈ స్థలంలో భారీ ఆడిటోరియం నిర్మించాలంటూ కేసీఆర్ ఆలోచన చేశారు. తదనంతరం నిజామాబాద్ నగర అభివృద్ధిపై కొద్ది రోజుల క్రితం జరిగిన సమీక్షలోనూ ఈ అంశంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. కళాభారతి నిర్మాణానికి ఏర్పాట్లు ముమ్మరం చేయాలని చెప్పడంతో వెనువెంటనే యంత్రాంగం పాత కలెక్టరేట్ భవనాలను పూర్తిగా నేలమట్టం చేసి చదును చేసింది. ఇప్పుడీ ప్రాంతంలోనే కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఆడిటోరియం నిర్మాణం కానున్నది. ఇందుకు సంబంధించిన పూర్తి బాధ్యతలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి సీఎం అప్పగించారు. ఇందుకోసం రూ.50కోట్లు వెచ్చించబోతున్నారు. ఇందూరు కళాభారతి భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారు. శనివారం ఉదయం 11గంటల ప్రాంతంలో కేటీఆర్ చేతుల మీదుగా లాంఛనంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతోపాటు మరిన్ని నగరాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)
వ్యవస్థను అడ్డుకుం టామని డిజిపి తెలిపారు. హైదరాబాద్లో శుక్రవారం అన్ని జిల్లాల అధికారులతో ఎన్డీపీఎస్ చట్టం, దర్యాప్తు పక్రియపై నిర్వహించిన ఒకరోజు శిక్షణను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటిక్స్ డ్రగ్స్ ,సైకోట్రోపిక్ పదార్థాలు యువతను పెడదారిన పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సమాజంలోని కొన్ని వర్గాలల్లో మాదకద్రవ్య వ్యసనం ప్రబలంగా మారిందని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల రవాణా వ్యవస్థీకృత నేరంగా మారిందని, గొలుసుకట్టు కేసులను విచ్ఛిన్నం చేయడానికి శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేయాలని సూచించారు.
మూలాల గమ్యాన్ని గుర్తించి చర్యలు తీసుకున్నప్పుడే డ్రగ్స్ను కంట్రోల్ చేయవచ్చని తెలిపారు. ఎన్డీపీఎస్ చట్టంలో నిర్దేశిరచిన విధానం ప్రకారం డ్రగ్స్ స్వాధీనం సక్రమంగా చేపట్టాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐడీ ఏడీజీపీ మహేశ్ ఎం భగవత్ మాట్లాడుతూ గత సంవత్సరం తెలంగాణలో 214 మంది నేరస్థులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశామన్నారు. రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఎ. రాంగధన్,నార్కొటిక్ సెల్ ఎస్పీ సి.అనసూయ తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

# షర్మిల పాదయాత్రకు కండిషన్స్

(మొదటి పేజీ తరువాయి)
చెన్నారావుపేట మండలం లింగగిరి వద్ద గత ఎడాది నవంబర్ 28న షర్మిల అరెస్టతో పాదయాత్ర నిలిచిన విషయం తెలిసిందే. ఈనెల 25న తిరిగి పాదయాత్ర నిర్వహించుకోవాడనికి సీపీకి వైఎస్ఆర్టీపీ నేతలు దరాఖాస్తు చేశారు. అయితే వచ్చే నెల 2 నుంచి 18 వరకూ పాదయాత్ర నిర్వహించుకోవడానికి సీపీ రంగనాథ్ అనుమంతించారు. ఉదయం నుంచి 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే పాద యాత్రకు అనుమతినిచ్చారు. పార్టీలు, కులాలు, మతాలు, వ్యక్తిగతంగా ఉద్దేశించి వివాస్పదవాఖ్యలు చేయవద్దని కండీషన్లు పెట్టారు. ర్యాలీల్లో క్రాకర్స్ ఉపయోగించవద్దని, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల విధులకు ఆటంకం కలిగించవద్దంటూ అనేక నిబంధనలతో పాదయాత్రకు అనుమతినిచ్చారు.
లింగగిరి గ్రామం నుంచి నెక్కొండ, పర్వతగిరి, వర్ధన్నపేట, వరంగల్, హనుమకొండ, కాజీపేట ఘన్ పూర్ , జఫర్ గడ్, ఘన్ పూర్, నర్మెట్ట, జనగామ, దేవుర్పుల , పాలకుర్తి మండలం దరిదేపల్లి వరకు షర్మిల పాదయాత్రకు అనుమతి లభించింది.

## హెల్పింగ్ నేచర్ టీమ్
# ఫౌండర్ ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ జనవరి 27 (ప్రజామంటలు):** హెల్పింగ్ నేచర్ టీమ్ ఫౌండర్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రసాద్ తేజ మానవతా ధృక్పధంతో ప్రతి శుక్రవారం బీదలు, అనాధలకు



ఒకపూట అన్నదానంలో భాగంగా జనగామ లోని రైల్వే స్టేషన్ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ నేచర్ టీమ్ ఫౌండర్ పాస్టర్ ప్రసాద్ తేజ, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# బీఎస్పీలో 50 మంది యువకుల చేరిక

**చిగురుమామిడి జనవరి 27 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామం లో 50 మంది యువకులు బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. అనంతరం నూతన



గ్రామ శాఖ నియమించి, వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా బండి సదానందం గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు బోయిని శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బోయిన శేఖర్, చిట్యాల కోటేశ్వర్, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి సంపత్, కార్యదర్శి కోల లింగన్న, సహాయ కార్యదర్శి బండి రాజకుమార్, కోశాధికారి తాటిపల్లి పీటర్, కోల వెంకటేష్, కవ్వంపల్లి రాజు, కవ్వంపల్లి సతీష్, బండి మొగిలి, బండి సతీష్, కోల వంశి, రంజిత్, సారయ్య తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జ్ ఎనగందుల శంకర్,నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, మండల ఉపాధ్యక్షులు బండారుపెల్లి శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, మండల కార్యదర్శి పందిపెల్లి వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని
# అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**మెడికల్ ఆఫీసర్ డా. ప్రత్యూష**


**చిగురుమామిడి జనవరి 27 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు



కార్యక్రమం ఆరవ రోజు చిగురుమమిడి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇప్పటివరకు చిగురుమామిడి, ముల్కనూర్ గ్రామాలలో 620 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని కంటి వెలుగు శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డా. ప్రత్యూష కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. ధర్మనాయక్, ఆప్తాల్మిక్ అధికారి తిప్పారపు శ్రీనివాస్, డిఈఓ మహేష్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జరసం గౌరవ అధ్యక్షులు
# పొట్టబత్తిని భాస్కర్‌కు ఘన సన్మానం

**జనగామ జనవరి 27 (ప్రజామంటలు):** జనగామ రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్ 56వ జన్మదినం సందర్భంగా శుక్రవారం జనగామలో స్థానిక కవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కవులు మాట్లాడుతూ.... సాహిత్య సృజనకారులు, సామాజిక సేవకులు బహుముఖ



ప్రజ్ఞాశాలి బహు పట్టా కోవిదులు భాస్కర్ అని కొనియాడారు. సరస్వతి పుత్రులు, విద్యావేత్త భాస్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ, చిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ సాయికిరణ్ మ్యూజికల్ ఛానల్ అధినేత చిలుమోజు సాయికిరణ్, కవులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గంగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కెనడా, టొరంటోలో అంబరాన్ని అంటిన
# హార్ట్ ఫుల్ నెస్ వార్షిక వేడుకలు

**హైదరాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** కెనడా టొరంటోలో హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ 49వ వార్షికోత్సవ వేడుకలు మరియు సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను చవిచూపించాయి. 1000 మంది కి పైగా ప్రవాస భారతీయులు పాల్గొన్న ఈ వార్షిక వేడుకలు మరియు సంక్రాంతి సంబరాలలో వంద మంది కళాకారులు సంగీతం, నృత్యం, వాయిద్యాలతో ప్రదర్శన ఇచ్చారు. హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ సభ్యులు యోగా,ధ్యానం వాటి ఉపయోగాలను వివరించారు. ప్రేక్షకులను పది నిముషాల పాటు కళ్ళు మూసుకోమని అందరిచేత ధ్యానం చెయ్యించారు. ధ్యానం ముగిసిన వెంటనే హాల్ ప్రేక్షకుల చప్పట్లతో మార్మోగింది. పది నిముషాల ధ్యానం తో తమకు ఎంతో రిలాక్స్ గా ఉన్నట్లు, మనసు తేలిక అయినట్లు అనుభూతి పొందామని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. కెనడా లోని హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ ప్రధాన నిర్వాహకులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా బిర్చ్‌మౌంట్ ఫ్రెండ్స్ క్లబ్, ఒంటారియో తెలుగు ఫౌండేషన్, దుర్హం తెలుగు క్లబ్ సంస్థలు . ముఖ్యం గా సూర్య కొండేటి, మురళి రెడ్డి చెర్ల, వెంకట్, సర్దార్ ఖాన్ లు ఎంతో స్ఫూర్తి నిచ్చారు. హార్ట్ ఫుల్ నెస్ సంబరాల నిర్వహణను తమ భుజస్కంధాలపై వేసుకుని కనుల పండువగా రక్తి కట్టించిన నిర్వాహకులు ప్రవాస భారతీయులైన విశ్వనాథన్ శ్రీనివాసన్, మోహన్ బోండా, సూర్య కొండేటి, మురళి రెడ్డిచర్ల, వెంకట్ చిలువేరు లను ఆయా సంస్థల సభ్యులు అభినందించారు. థార్న్‌హిల్, ఎంపీపీ లారా స్మిత్, ఎంపీపీ దీపక్ ఆనంద్, థోర్న్‌హిల్ ఎంపీ మెలిస్సా లాంట్స్‌మన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరయిన అతిధులందరికి నిర్వాహకులు చక్కటి ఆతిద్యం






విందు ఏర్పాటు చేశారు. టొరంటో హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహక కార్య దర్శకులు విశ్వనాథన్ మరియు మోహన్ బోండా మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ హృదయపూర్వక లక్ష్యం-నమ్మకం, సహనం, ప్రేమ, ఓర్పు, క్రమశిక్షణ. అంగీకారం వంటి మంచి లక్షణాలను పెంపొందించడంలో మన భావితరాలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని మరిన్ని తెలుగు ఔన్నత్యాన్ని ఉన్నత స్థితికి పెంచే మంచి తెలుగు కార్యక్రమాలతో ముందుకు వస్తామని తెలిపారు.

## జగిత్యాల రచయిత నేరెళ్ళ శ్రీనివాస్‌కు
# తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం

**జగిత్యాల జనవరి 27 (ప్రజా మంటలు) :** సమాజం నుండి పాఠాలు నేర్చుకొని, స్వయం కృషితో రచయితగా ఎధిగిన జగిత్యాల మండలం, హన్మాజిపేటకు చెందిన నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాసిన దుల్దుమ్మ అనే నవలకు తెలుగు విశ్వవిద్యాలయం వారు ఈ సంవత్సరం ఉత్తమ నవల పురస్కారం అందిస్తున్నట్లు ప్రకటించారు. గౌడ కుల వృత్తి కల్లుగీతనే తన వృత్తిగా ఎంచుకొని బతుకు పోరు చేస్తున్న శ్రీనివాస్, ఓపెన్ యూనివర్శిటీల ద్వారా ఏం ఏ తెలుగు పోర్తి చేసి, ఇటీవలే మానవక్కులపై అంబేద్కర్ విశ్వవిద్యాలయం న్ంది పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కూడా అపూర్తిచేయడం ఇతని ప్రత్యేకత. రచయితగా నిరంతరం కథలు, నవలలు రాస్తూనే, గీతాకార్మికుల జీవితాలపై పరిశోధనలు కూడా చేస్తున్నారు. మానవహక్కుల డిప్లొమాలో ఈయన ఎంచుకొన్న అంశం కూడా గీత కార్మికుల హక్కులే కావడం విశేషం. గౌడ కులస్తులు, గీత కార్మికుల జీవితాలపై మొదటిసారిగా తెలుగులో నవలను రాసింది కూడా నేరెళ్ళ శ్రీనివాసే. ఇతని మొదటి రచన "బతుకుతాడు" లో పూర్తిగా స్థానిక గీతాకార్మికుల వెతలను సజీవంగా చిత్రీకరించాడు. ఇప్పటివరకు దాదాపు 10 పుస్తకాలు రాశాడు. ప్రతిరోజూ కల్లు గీసుకొంటూ, జీవనం కొనసాగిస్తుఏ తనా తీరిక సమయంలో రచనలు చేయడం ఈయన ప్రవృత్తి.




తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారానికి ఇతని రచన ఎన్నికకావడం పట్ల ప్రముఖ తత్వవేత్త, ౹రచయిత బి ఎస్ రాములు, పాత్రికేయులు సిహెచ్.వి. ప్రభాకర్ రావు హర్షం వ్యక్తం చేశారు.

# సీపీఐ జనగామ నియోజకవర్గ కమిటీ కార్యదర్శిగా శ్రీనివాస్

**సహాయ కార్యదర్శిగా అశోక్ ఎన్నిక**

**ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ జనవరి 27(ప్రజామంటలు):** సిపిఐ పార్టీ విస్తరణ, జన సమీకరణ కొరకు జనగామ నియోజకవర్గానికి నూతన కమిటీ ఎన్నిక చేశామని సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ శాసనసభ్యులు, సి. హెచ్. రాజారెడ్డి ప్రకటించారు. శుక్రవారం జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జనగామ నియోజక వర్గ కార్యకర్తల విస్తృత సమావేశములో సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ తో పాటు రాజారెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పార్టీ విస్తరణ,ప్రజా పోరాటాల లో జన సమీకరణ, ఎన్నికల్లో ఓట్ల శాతం పెంచడం, లక్ష్యంగా నియోజకవర్గ కమిటీలు పని చేయాలని, బూత్ స్థాయిలో కమిటీలు వేయాలని, జనగామ నియోజకవర్గంలో పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ,దేశ రాజకీయాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టుతూ కలుషితం చేస్తున్నదని, ఈనాడు రాజకీయాలు వ్యాపారంగా మారి, కోట్లు ఖర్చు పెట్టి నోట్లద్వారా ఓట్లు కొంటూ సామాన్యులకు, ఎన్నికల్లో నిలబడ లేని దుస్థితి కల్పించారని దుయ్యబట్టారు. దానికి ప్రత్యామ్నాయముగా దామాషా ఎన్నికలు నిర్వహించాలని, ఈ విధానం వలన కులం మతం, డబ్బు, పార్టీ ఫిరాయింపులు,ఉప ఎన్నికలు వంటివి ఉండవని,ఈ విధానం చాలా దేశాల్లో ఉందని,మనదేశములో క్రియాశీలక రాజకీయాలు ఏర్పడతాయని, ఈ విధానము ప్రజల డిమాండ్ గా ముందుకు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఆకుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా అందే అశోక్ లతో పాటు పాతూరి సుగుణమ్మ, సొప్పరి సోమయ్య, మంగళంపల్లి జనార్దన్,









ఈర్ల భూమయ్య, పాతూరి ప్రశాంత్, నర్సింహచారి, చల్లోజు మల్లేశం, గుంటి కుమారస్వామి, కె. బాల్ మోహన్, బంటు పాండు లతో నూతన కమిటీ ఎన్నికైనది.

# కేసీఆర్ సారూ! అనాధ పిల్లలకిచ్చిన హామి ఏమైంది?!

**మంద కృష్ణ మాదిగ సూటి ప్రశ్న**

**సికింద్రాబాద్ జనవరి 28 ( ప్రజామంటలు):** అటు రాజ్యాంగ ఫలాలు దక్కని, ఇటు కన్న తల్లిదండ్రులు లేని అనాధల సంక్షేమం కోసం ఎన్నో హామీలిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏండ్లు గడుస్తున్నా ఇంకా స్పందించకపోవడం ఘోరమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. పార్శీగుట్ట లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... అనాధ పిల్లల ఉన్నత చదువుల కోసం రెసిడెన్సియల్ పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి సరిగ్గా 7 సంవత్సరాల, 7 నెలల, 7 రోజులైందన్నారు. ఈ విషయమై కేబినేట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక కు కూడ దిక్కు, దివాణ లేదన్నారు. అనాధ పిల్లలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జనవరి 30 న ఇందిరాపార్కు వద్ద అనాధ పిల్లల అరిగోస పేరుతో మహాదీక్ష చేపడుతున్నామని అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 12 న హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని దిగ్బందం




చేస్తామని పేర్కొన్నారు. తమ ఆందోళనలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్నా ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## పంచాయతీ అవార్డులో
# భాగంగా ఫీల్డ్ వెరిఫికేషన్

**ఇబ్రహింపట్నం జనవరి 27 (ప్రజామంటలు):** మండలంలోని డబ్బ, ఫకీర్ కొండాపూర్, వర్షకొండ గ్రామములలో పంచాయతీ అవార్డ్స్ లలో భాగముగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. డబ్బ






గ్రామములో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఫకీర్ కొండాపూర్ గ్రామమునకు డిప్యూటి ఈఈ మెట్ పల్లి యం. ఆనంద్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ - అఖిల్, వర్షకొండలో ఈఈపిఆర్ జగిత్యాల ఆన్లైన్ లో నమోదు చేసిన వివరములను గ్రామాలలో పరిశీలించి జిల్లా కార్యాలయానికి నివేదిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కట్కం ప్రభు, మండల పంచాయతీ అధికారి దొండ కృపాకర్, సర్పంచ్ లు గుంటీ లక్ష్మి, లింగంపల్లి గంగాధర్, ఎంపీటీసీ పొనకంటి వెంకట్, ఉప సర్పంచ్ మంగిలిపెల్లి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు రాణీ, సరిత, రాకేష్, నాయకులు తుక్కరాం, దేవన్న, పంచాయతీ సిబ్బంది పాల్గోన్నారు.



**జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గౌడ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనర్స్ అసోసియేషన్ (గోపా) జగిత్యాల జిల్లా శాఖ వారి నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా లైబ్రరీ ఛైర్మెన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డా. చంద్ర శేఖర్ గౌడ్**

# పూర్వ విద్యార్థితో అపూర్వ కలయిక

**జగిత్యాల జనవరి 27 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని శ్రీ వాణి కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి ఎన్. మహేష్ ఉద్యోగరీత్యా తన



విధుల్లో భాగంగా జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా గతంలో తాను విద్యను ఆర్జించిన శ్రీవాణి జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థి దశ నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని అధ్యాపక బృందంతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలకు దశాబ్దాల కాలం తర్వాత విచ్చేసిన పూర్వ విద్యార్థితో అధ్యాపక బృందం గ్రూప్ ఫోటో దిగి కళాశాల జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం జే. రంగారెడ్డి, కే. వేణుగోపాల్, ఎన్. శ్రీనివాస్ చారి పి. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు
# స్వచ్ఛ్ భారత్‌లో పాల్గొనాలి

**పవర్ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీవాస్తవ**

**సికింద్రాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** ప్రధాన మంత్రి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ్ భారత్ లో పాల్గొని, మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకొని, అందరికి ఆదర్శంగా నిలవాలని



కవాడిగూడ లోని పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ సమయాన్ని కొంత సామాజిక సేవకు కేటాయించాలని కోరారు. శుక్రవారం పవర్ గ్రిడ్ ఉద్యోగులు ఇందిరాపార్కులో స్వచ్ఛత డ్రైవ్ నిర్వహించి, పార్కులో చెత్తను తొలగించారు. ప్లకార్డులతో పార్కులో స్వచ్ఛ్ భారత్ పై సందర్శకులకు అవగాహన కల్పించారు. చీఫ్ జనరల్ మేనేజర్లు ఎన్.వీ. రాజు ( ప్రాజెక్ట్ ), అలోక్ కుమార్ వర్మ (ఏఎం), సీనియర్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ వేదికగా నిలదీయాల్సిందే!

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న తరుణంలో తెలుగు రాష్ట్రాల ఎంపిలు తమ రాష్ట్రాల సమస్యలపై గళం విప్పాల్సి ఉంది. ఇంతకాల ఏదో ఒక విధంగా తప్పించుకుంటున్న తీరు ఇప్పుడు ఇక చెల్లబోదు. ఎన్నికల సీజన్‌లో ప్రజల ముందుకు వెళ్లబోతున్న తరుణంలో పార్లమెంటులో సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం మొహం చాటేసినా చెల్లింది. ఇక చెల్లదన్న విషయం పాలక, విపక్ష పార్టీలు గుర్తించాలి. బిజెపి కూడా ఇంకెంతోకాలం మభ్యపుచ్చే మాటలతో ప్రజలను మోసగించలేదు. విశాఖ ఉక్కు, బయ్యారం ఉక్కు, కడప ఉక్కులపై నిర్మొహమాటంగా తేల్చాలి. కృష్ణా జలాలలపైనా పంచాయితీ తేల్చాలి. గత ఎనిమిదన్నరేళ్లుగా అనేక సమస్యలు ఉన్నా వాటిని చర్చించడం లేదు. విభజన పక్రియ ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పుట్టించింది. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటికీ నష్టం చేస్తున్నదని..ఎపి ప్రజలు వాపోతున్నదీ కూడా నిజమే. సానుభూతికన్నా సమస్యల పరిష్కారం ముఖ్యమన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. విభజన తరవాత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు మానసికంగా స్థిరపడి పోయారు. ఎవరికి వారు బతుకుతున్నారు. ఈ స్థితిలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కాకుండా ప్రధాని మోడీ సమస్యలను పరిష్కరించే పెద్దరికం తీసుకోవాలి. ఏ ప నిచేసినా అది ఈ దేశ భవిష్యత్ కోసమే అని గుర్తించాలి. కేంద్రం విభజన హామీలను నెరవేర్చడం లేదన్న ఆగ్రహంతో ఉన్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరంతరం ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఎపిలో అధికార వైసిపి పట్టించుకోక పోయినా విపక్షాలు సమస్యలపై నిలదీస్తున్నారు.మోడీ తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మోడీపై విమర్శల దాడికి పూనుకున్నాయి. తిరుపతి పుణ్యక్షేత్రంలో మోదీ ఎన్నికల ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ప్రమాణం చేసినా నెరవేర్చ లేదు. సరికాదా రకరకాల విన్యాసాలు చేశారు. కడప ఉక్కు సంగతి పక్కన పెడితే ఉన్న విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మడానికి సిద్ధం అయ్యారు. ఇది నిజంగానే ప్రజలకు ఆగ్రహం తెప్పించే విషయం. ఉద్యమం ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బకొట్టడమే. అమరావతి ఉద్యమం సాగుతున్న వేళ వారికి కనీస స్వాంతన చేకూర్చే ప్రయత్నం చేయలేదు. మోదీ ఆదానీ,అంబానీ లాంటి వారికి మాత్రమే అండగా ఉంటున్నారన్న భావన ప్రజల్లో బాగా బలపడిపోయింది. పేదలను నిరుపేదలుగా మార్చేస్తున్నారన్న విమర్శలకు మీడియా ద్వారా బాగా ప్రాచుర్యం వస్తోంది. పలు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టడం, వాటిని సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేయడం..నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారిని దేశం దాటించడం వంటి వాటిపైనా ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. ఇవన్నీ మోడీ నేతృత్వంలో జరిగినవే అన్న భావనా ఉంది. రాష్ట్ర విభజన పక్రియపై కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చిన మోడీ..సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పరువు తీయాలన్న లక్ష్యాన్ని ఎంచుకున్నరే తప్ప తెలుగు రాష్ట్రాల సమస్య లు మాత్రం పరిష్కారం కావడం లేదు. రాష్ట్ర విభజనను కాంగ్రెస్ ప్రజాస్వామిక పద్దతిలో చేయలేదన్న భావన ఉంటే.. సమస్యలను ఏ విధంగా పరిష్కరించారో..చెప్పుకునేందుకు మోడీకి, బిజెపికి కూడా ఏమీ లేదు. ఎందుకంటే ఎపికి ఒక్కటంటే ఒక్క ప్రయోజనం కూడా చేకూరలేదు. చర్చకు తావులేకుండా అహం కారంతో నాటి కాంగ్రెస్ వ్యవహరించిందని మోదీ వాదనగా ఉంది. అయితే అనేక బిల్లులను మోడీ కూడా అలాగే చేశారు. పెరుగుతన్న నిత్యావసర ధరలు, పెట్రలో ధరలు, గ్యాస్ ధరలు, ఇంటి నిర్మాణ ధరలు.. జిఎస్టీ వాతలు వంటి వాటి ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నాయో అనుభవిస్తున్న ప్రజలకు మాత్రమే తెలుసు. పార్లమెంట్ సమావేశాల్లో వాటిగురించి ప్రస్తావించకుండా ఉండేందుకు బిజెపి ముఖ్యంగా మోడీ ఎన్నో ఎత్తుగడలు వేస్తున్నారన్న భావన ప్రజల్లో ప్రబలుతోంది. నిజానికి మోడీ వచ్చాక ఓ బృహత్తర భారతం ఆవిష్కృతం అవుతుందని అంతా భావించారు.

ప్రధానంగా సామాన్యులు చాలా ఆశ పడ్డారు. కానీ జరిగింది అందుకు పూర్తి భిన్నంగా ఉంది. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్‌టీ వరకు తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడుతున్నా.. మోడీ ఏనాడూ దానిపై చర్చించడంలేదు. వ్యవసాయ చట్టం పట్ల రైతులు ఎంతగా వ్యతిరేకించారో అర్థం చేసుకోవాలి. అలాంటి పోరాటాలు చేస్తే తప్ప మోడీ దిగిరాడని ఉమ్మడి ఎపి ప్రజలు కూడా గుర్తించాలి. తమ స్వార్థ రాజకీయాల ను పక్కన పెట్టి పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విమర్శలు, ఎదురుదాడి విధానాలు, అధికారమే లక్ష్యంగా పనిచేసే పద్ధతిని వీడాలి. విభజన సమస్యలపై పార్టీలో అంతర్గతంగా చర్చజరగడం లేదు. అయినా ఈ దేశాన్ని ఉద్ధరించే మహానుభావుడన్న రీతిలో మోడీని సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తే ప్రచారంలో బిజెపి నేతలు పోటీపడుతున్నారు. దేశంలో అనేక భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు మోడీ ప్రభుత్వం భరోసాగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫల మయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావిం చడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే కాలం గడుపుతున్నారు. కనీసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాల్లో అయినా దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్టాలి. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి.



---




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## వనదేవత ఆగ్రహం

## ఉపాయము

అనగనగా సంకెళ్లపల్లి గ్రామంలో రామయ్య సీతమ్మ అనే దంపతులు ఉండేవారు. వారు చాలా పేద కుటుంబం. తినడానికి కూడా అన్నం



ఉండేది కాదు రామయ్య. ఎప్పుడు అడవిలోకి వెళ్లి కట్టెలు తెచ్చి అమ్మే వాడు. ఒకరోజు ఇంట్లో సీతమ్మ రామయ్యలతో ఇలా అన్నది.

ఎప్పుడు అడవిలోకి వెళ్లి కట్టలు తెచ్చే బదులు చెట్లను నరుకుతూ వ్యాపారం చేయు అని సలహా ఇచ్చింది.

రామయ్య వెంటనే మొదటిగా రెండు మూడు చెట్లను నరుకుతూ వ్యాపారం చేస్తాడు.

లాభం ఎక్కువగా రావడంతో, రామయ్య ఎక్కువ చెట్లను నరుకుతూ, ఊరిలో వాళ్లని కూలీలను తెచ్చుకొని, చెట్లను నరు కుతూ లారీలకు లారీలు నింపుతూ అమ్మేవాడు. రామయ్య కొన్ని రోజుల్లోనే పేద నుండి ధనికుడిగా వెళ్లిపోయాడు. ఒకరోజు రామయ్య కూలీలను తీసుకొని రావడానికి ఊరిలోకి వెళ్తాడు. కూలీలను రమ్మంటే మేము రామంటారు. మీరు మాకు చాలా తక్కువ డబ్బులు ఇస్తున్నారు. అందుకే రామంటమన్నారు. కట్టెలు తీసుకెళ్లడానికి లారీ వస్తుంది. కానీ కూలీలు రాకపోయేసరికి, రామయ్య సీతమ్మలు లారీలు నింపడానికి అడవికి వెళ్తారు.

రామయ్య చెట్లను నరుకుతాడు. .సీతమ్మ లారీలలో కట్టెలను వేస్తుంది. రామయ్య చెట్లను కోసేటప్పుడు చెట్టు కొమ్మ వచ్చి రామయ్య మీద పడుతుంది. రామయ్యకు కాలు, చేయి విరుగుతాయి. ఇంకా చాలా గాయాలు అవుతాయి. సీతమ్మ ఇంట్లో ఉన్న డబ్బులతో రామయ్యను ఆసుపత్రికి తీసుకెళ్తుంది. డాక్టర్ చూసి అతని కాలుకు చేతుకు కట్టు కడతాడు. రామయ్య మంచంకే పరిమితం అవుతాడు. సీతమ్మ అన్ని అమ్ముకుంటూ అతనిని బాగు చేయించుకుంటుంది. రామయ్య మళ్ళీ పేదవాడిగా మారుతాడు.

రామయ్య చెట్లు మనకు గాలిని ఇస్తు,ఎన్నో రకాలుగా ఉపయోగపడు తుంది. కానీ నేను చేసింది చాలా పెద్ద తప్పు అని తెలుసుకున్నాడు. రామయ్య చెట్లను నరకవద్దని నిర్ణయించుకొని రామయ్య సీతమ్మలు, ప్రభుత్వం వారు ఇచ్చే ఆర్థిక సహాయంతో, గేదెలను కొనుక్కొని, పాల వ్యాపారం చేస్తూ కుటుంబం గడుపుతున్నారు. అదే అడవిలో ఆవులను మేపు కొంటున్నారు. ఈ వ్యాపారం అనతి కాలంలోనే "మూడు పువ్వులు ఆరు కాయలుగా" వర్ధిల్లింది. దంపతులిద్దరూ సంతోషంగా ఉన్నారు.

**నీతి: చెట్లను రక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయి.**

**- కె. ప్రసన్న,10వ తరగతి**
**జడ్పీ స్కూల్ రాయిలాపూర్**
**మెదక్ జిల్లా**

---

# బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

## జనవరి 28... గిడుగు వెంకట సీతాపతి జయంతి

బాల సాహిత్య రచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి.1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రి యలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట



సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.

సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావ హారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంప తులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్ట భద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషా నుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలన చిత్రాల్లోను మరియు కొన్ని నాటకా ల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలు వడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితు లయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాం ధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహిం చారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొగ్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కా రం లభించింది. ఆయనను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది.

సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసు లో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాల యాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చా రు. ఎందరో, కవులకు రచయిత లకు మార్గ దర్శకులయ్యారు.

పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమా లలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

---

# మోడీ తీరుతో దేశంలో ఆశావహ రాజకీయాలకు అవకాశం

హైదరాబాద్,ఫిబ్రవరి10: బిజెపిపై అమీతుమీకి సిద్దమయిన బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ ప్రత్యామ్నాయ రాజకీయాలకు కేంద్ర బిందువు అవుతారా అన్న చర్చసాగుతోంది. కేంద్రానికి వ్యతిరేకంగా విమర్శల దాడిని పెంచిన సిఎం కెసిఆర్..ఇటీవల ప్రధాని మోడీ పర్యటనలను బహిష్కరించారు. కనీసం ఆయనకు స్వాగతం పలికేందుకు కూడా వెళ్లలేదు. గవర్నర్ వ్యవస్థను వ్యతిరేకిస్తున్నారు. తమిళసై తీరుతో ఆగ్రహంగా ఉన్న కెసిఆర్ ఆమెతో అమీతుమీ అన్నట్లుగా ఉన్నారు. గణతంత్ర వేడుకల్లో ఇది మరింత స్పష్టం అయ్యింది. ఫిబ్రవరి 17న సచివాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఇర్ణయించారు. ఈసారి మరో ఇద్దరు సిఎంలను ఆహ్వానిస్తున్నారు. గతంలో ఎన్టీఆర్ చేసిన కృషిలాగా కెసిఆర్ గట్టిగా అడుగులు వేయడం లేదు. విపక్షాలను చేసి కొత్త రాజ్యాంగాన్ని తీసుకురావలసిన అవసరం ఉందని గతంలో ప్రకటించారు. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయం కోరుకునే ఇతర నాయకులు మాత్రం సీరియస్‌గా తీసుకోవడం లేదు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడైన తర్వాత కాంగ్రెస్ పుంజుకుందన్న అభిప్రాయం వ్యాపించింది. దీంతో భారతీయ జనతా పార్టీని కేసీఆర్ మళ్లీ టార్గెట్‌గా ఎంచుకున్నట్టు అనిపిస్తోంది. తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఉన్నారు. ఉత్తరాదిన తిరుగులేని పరిస్థితి ఉన్నా.. దక్షిణాదిలో వారికి పట్టుచిక్కడం లేదు. ఇంతకుముందు దక్షిణాదిన మొదటిసారిగా కర్ణాటకలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు మళ్లీ తమ హయాంలో తెలంగాణలోనైనా అధికారంలోకి రావాలని మోదీ ద్వయం




ఏకతాటిపైకి తీసుకుని రాలేకపోతున్నారు. గతంలో పార్టీలు, నేతల మధ్య వైరుధ్యాలు ఉన్నా ఎన్టీఆర్ అందరినీ ఒకే దారిలోకి తేగలిగారు. అలా తెస్తే తప్ప మోడీకి ప్రత్యమ్నాయం సాధ్యం కాదు. అలా చేస్తేనే కనీసం మోడీని ఎదరించగలిగే వేదిక సాధ్యం కాగలదు. ఈ క్రమంలో దేశంలో ప్రత్యమ్నాయా రాజకీయాలు, దేశ అవసరాలు, పరిష్కారాలను ప్రజల ముందుంచి చర్చ చేస్తున్నారు. బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టేందుకు రంగం సిద్దం చేసారు. అలాగే విపక్షాలు కూడా మోడీ తీరుపై మండిపడుతున్నాయి. ఈ క్రమంలో కెసిఆర్ రాజకీయ పునరేకీకరణకు పూనుకుంటారా అందుకు.. సిద్దంగా ఉన్నారా అన్న చర్చ జరుగుతోంది. మోడీ తీరుతో దేశంలో ఆశావహ రాజకీయాలకు అవకాశం ఏర్పడింది. అయితే దానిని పూడ్చే క్రమంలో ఎవరికి వారు పోరాడుతున్నారు. కలసి పోరాడాలన్న సంకల్పం ఉన్నా ఎవరు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై వరుసగా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. విరుచుకుపడ్డారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరింత బలంగా పోరాడతానని ప్రకటించారు. పనిలో పనిగా ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు సంకల్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో బీజేపీకి ఏ మాత్రం అవకాశం లేదు. ఇక మిగిలింది తెలంగాణనే కనుక ఈ రాష్ట్రంపై వారి దృష్టిపడింది. తెలంగాణను చేజిక్కించుకోవడం కోసం ఎంతదూరం వెళ్లడానికైనా వారిరువురూ సిద్ధంగా ఉన్నారు. అయితే పరిస్థితులు అనుకూలిస్తున్న వేళ తెలంగాణపై ప్రధాని మోడీ ప్రత్యే దృష్టి సారించింది. అయితే కెసిఆర్ నియంతృత్వ పోకడల విషయంలో ప్రజలు కూడా అసహనంగానే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇంచుమించుగా నియంతులు గానే రాజ్యం ఏలుతున్నారు. ఏ మంత్రి కూడా కేసీఆర్, జగన్‌ల ముందస్తు అనుమతి లేకుండా తమ శాఖకు సంబంధించిన విషయంలో కూడా నిర్ణయం తీసుకునే ధైర్యం చేయడం లేదు. ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించిన తర్వాత ఏక వ్యక్తి పాలన మొదలైంది. అది ఇప్పుడు కేసీఆర్, జగన్ రూపంలో పరాకాష్ఠకు చేరింది. ప్రజాస్వామ్యంలో ప్రజలదే సర్వాధికారం అనే మౌలిక సూత్రాన్ని విస్మరించి ప్రజలు ఇచ్చిన అధికారంతో నేతలు సర్వభోగాలు అనుభవిస్తున్నారు. మొత్తంగా కేంద్రంలో గుణాత్మక రాజకీయాలతో ముందుకు సాగితే ప్రజలు కూడా స్వాగతించవచ్చు.

---

# పార్టీలో ప్రశ్నించే గళం లేని బిజెపి

## మోడీ చర్యలను నిలువరించే శక్తి ఏదీ

**న్యూఢిల్లీ,జనవరి27:** దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు దిగి రావడం లేదు. ద్రవ్యోల్బణం అదుపు కావడం లేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కాంక్షించిన ప్రజలు రెండోమారు నరేంద్రమోడీకి అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. దేశంలో అత్యాచారాలు, అరాచకాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. దేశంలో ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హవా నడుస్తోంది! ఆయన వ్యూహాల ముందు మిగతా పార్టీల వ్యూహాలు చెల్లకుండా పోతున్నాయి. అందుకే నేనే సుపీరియర్ అనే భావనతో ఆయన వ్యవహరిస్తున్నారు. ఆయన ఇవ్వాళ ఈ స్థాయికి రావడానికి ఆ పార్టీకి చెందిన ఎంతోమంది నాయకులు.. ముఖ్యంగా ఎల్.కె.ఆద్వానీ వంటివారి ఆశిస్సులు ఉన్నాయి. ఇప్పుడు వారినందరినీ ఎక్కడ ఉంచారో అందరికీ తెలిసిందే! ప్రధానమంత్రి కాలేకపోయినా రాష్ట్రపతి అయినా కావాలనుకున్న ఆద్వానీని అడ్రస్ లేకుండా చేశారు. ఒకప్పుడు వేదికలపై ఆసీనులైన బీజేపీ అగ్ర నాయకులకు వెనుక నుంచి మంచినీళ్ల సీసాలను అందించిన నరేంద్ర మోదీ, ఇప్పుడు అదే నాయకులకు తన ముందు స్వేచ్ఛగా కూర్చోలేని పరిస్థితి కల్పించారు. అంటే పదవితో పాటు గాంభీర్యాన్ని, అహాన్ని సొంతం చేసుకున్నారు. దీంతో ప్రజల సమస్యలపై నేరుగా చర్చించే అవకాశం లేకుండా చేసుకున్నారు. పార్టీలో దీనిపై చర్చ జరగడం లేదు. దేశంలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు లేకుండా పోయింది. విదేశీ పర్యటనలకు ఇస్తున్న ప్రాధాన్యం దేశంలో సమస్యలు తెలుసుకోవడానికి ఇవ్వడం లేదు. మామూలుగా అయితే అమెరికా అధ్యక్షుడు సుప్రీం అన్న భావన ఇతర దేశాల అధినేతలకు ఉంటుంది. కానీ మోడీ ఇప్పుడలాంటి భావనలో ఉన్నారన్న భావన కల్పిస్తున్నారు. అందుకే సమస్యలను పరిష్కరించ గలిగామని, వాటిని అధిగమించామని భావిస్తున్నారు. అదేరీతిలో ప్రజలను నమ్మించడానికి ప్రధాని నరేంద్రమోడీ గత ఎనిమిళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందుకే నోట్ల రద్దు, జిఎస్టీ వంటి విషయాలను పార్లమెంటులో ప్రస్తావించి చర్చించే ధైర్యం నేటికీ చేయడంలేదు. వాటివల్ల కలిగిన నష్టాలను పూడ్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. ఎవరూ ప్రశ్నించ డానికి వీలుకాని భారీ బహిరంగసభల్లో మాత్రం అనర్గళంగా మాట్లాడుతూ



విపక్షాలను దుమ్మెత్తి పోస్తుంటారు. అలాగే పార్లమెంటులో కూడా తన వాక్చాతుర్యాన్ని ప్రదర్శిస్తుంటారు. ఇతర దేశాల అగ్రనేతల ఆలింగనాల్లో సేదతీరుతున్న ప్రధాని మోడీకి దేశంలోని సమస్యలు అస్సలు కనిపించకపోవచ్చు. ప్రవాస భారతీయుల చప్పట్లకు అలవాటు పడిన పెద్దమనిషికి దేశంలోని ప్రజల ఇక్కట్లు వినిపించకపోవచ్చు. అందుకే సమస్యలు పరిష్కారం కాక ప్రజల్లో అసహనం రాజ్యమేలుతోంది. తాము కోరుకున్నదేమిటి? దేశంలో జరుగుతున్న దేమిటి? అనే ప్రశ్న క్రమేణా బలపడుతోంది. అభివృద్ధి పేరుతో, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రధాని దేశాటనలు చేస్తూ దేశ సమస్యలను మాత్రం నడిబజారులో వదిలారు.చైనాతో సరిహద్దు సమస్యలు, పరిష్కరించే మార్గాలను అన్వేషించడం లేదు. వీటికి తోడు రైతుల ఆత్మహత్యలు - ఆక్రందనలు, కార్మికుల ఆందోళనలు పట్టించుకోవడం లేదు. నల్లధనంపై పోరాటంలో తాము రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకున్నామని అంటున్నారు. దేశంలో నల్లధనాన్ని, అవినీతిని నిర్మూలించడానికి పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని మోడీ పదేపదే చెప్పుకొచ్చారు. ఈ చర్య సత్ఫలితాలు ఇచ్చిందో లేదో మాత్రం చెప్పడం లేదు. నగదు రహిత లావాదేవీల నినాదం కూడా తెరవెనుకకు వెళ్లింది. ప్రజలకు సంబంధించిన విషయాలకన్నా ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే ఆలోచనలే మోడీ ముందు ఎక్కువగా ఉంటాయి.

# భారత్ బయోటెక్ నాసల్ కోవిడ్ వ్యాక్సిన్‌ను విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 27 (ప్రజా మంటలు):** ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేంద్ర సింగ్ భారత్ బయోటెక్ యొక్క నాసల్ కోవిడ్ వ్యాక్సిన్ అయిద్గార్ జ్నున్ ను విడుదల చేశారు.



భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్ డోస్ రూ.325కి ప్రభుత్వానికి అందుబాటులో ఉండగా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.800 ఖర్చవుతుంది. భారత్ బయోటెక్ డిసెంబర్ 2022లో ప్రాథమిక 2-డోస్ మరియు హెటెరోలాగస్ బూస్టర్‌గా ఆమోదం పొందింది. అంతకుముందు, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (DSCOR) 18 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల కోసం అత్యవసర పరిస్థితుల్లో ఇన్‌స్టానెజల్ వ్యాక్సిన్‌ను పరిమితం చేయడానికి ఆమోదించింది. 28 రోజుల వ్యవధిలో రెండు డోసుల టీకా వేయాలి. వ్యాక్సిన్ తయారీదారు భారత్ బయోటెక్ ప్రకారం, కోవిన్ వెబ్‌సైట్‌కి వెళ్లడం ద్వారా ఇంట్రానాసల్ వ్యాక్సిన్ మోతాదు కోసం అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం వాషింగ్టన్ యూనివర్సిటీ, సెయింట్ లూయిస్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. భారత్ బయోటెక్ ప్రీ-క్లినికల్ సేఫ్టీ మూల్యాంకనం, ప్రొడక్ట్ స్కేల్-అప్, ఫార్ములేషన్ మరియు డెలివరీ డివైజ్ డెవలప్‌మెంట్ కోసం మానవ క్లినికల్ ట్రయల్స్ కూడా నిర్వహించింది. ఉత్పత్తి అభివృద్ధి మరియు క్లినికల్ ట్రయల్స్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ యొక్క కోవిడ్ ప్రొటెక్షన్ ప్రోగ్రామ్ ద్వారా భారత ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమకూర్చింది.

# నైజీరియాలోని ఉత్తర-మధ్య ప్రాంతంలో బాంబు పేలి 50 మందికి పైగా మృతి

**న్యూఢిల్లీ, జనవరి27 (ప్రజామంటలు):** నైజీరియాలోని ఉత్తర మధ్య ప్రాంతంలో జరిగిన బాంబు పేలుడులో పలువురు మృతి చెందినట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారి ఒకరు బుధవారం వెల్లడించారు. నివేదికల ప్రకారం, ఉత్తర మధ్య నైజీరియాలోని నసరవా



మరియు బెన్యూ రాష్ట్రాల మధ్య మంగళవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. సమాచారం ప్రకారం, నైజీరియాకు చెందిన మియాతి అల్లా పశువుల పెంపకందారుల సంఘం ప్రతినిధి తసియు సులేమాన్ మాట్లాడుతూ, ఫులాని పశువుల కాపరుల బృందం తమ పశువులతో బెన్యూ నుండి నాసర్‌కు వెళుతున్నట్లు తెలిపారు. మేత నిరోధక చట్టాన్ని ఉల్లంఘించినందుకు అధికారులు జంతువులను అదుపులోకి తీసుకున్నారు. రాయిటర్స్ నివేదిక ప్రకారం, ఈ సంఘటనలో కనీసం 54 మంది మరణించారని సులేమాన్ చెప్పారు. కాగా పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. నస్రావా గవర్నర్, అబ్దుల్లాహి సులే, పేలుడులో మరణించిన వారి సంఖ్య గురించి ఇంకా ఎటువంటి సమాచారాన్ని పంచుకోలేదు లేదా పేలుడు వెనుక ఎవరు ఉండవచ్చో చెప్పలేదు. అయితే ఈ ఘటనతో ఏర్పడిన ఉద్రిక్తతను తగ్గించేందుకు భద్రతా సంస్థలతో సమావేశమవుతున్నట్లు ఆయన తెలిపారు.

# కశ్మీర్‌లోని లాల్‌చౌక్‌లో రెపరెపలాడిన్ త్రివర్ణ పతాకం


**న్యూఢిల్లీ, జనవరి 27 (ప్రజా మంటలు):** 74వ గణతంత్ర దినోత్సవాన్ని భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకున్నారు. కాగా, పలుచోట్ల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఢిల్లీ డ్యూటీ పాత్‌లో గణతంత్ర



దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి, వీటి చిత్రాలు వైరల్ అవుతున్నాయి మరియు దాని అందం కూడా చూడవచ్చు. వీటన్నింటిలో, శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌లోని క్లాక్ టవర్‌పై ఎగురవేసిన త్రివర్ణ పతాకం గురించి ఎక్కువగా చర్చిస్తారు. 1990 తర్వాత రెండోసారి లాల్ చౌక్ క్లాక్ టవర్‌పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. దీనికి ముందు, 2022 సంవత్సరంలో లాల్ చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో ఈరోజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. లాల్ చౌక్‌లోని బెల్ టవర్‌పై జాతీయ జెండా ఎగురుతున్నట్లు నగరం యొక్క ఛాయాచిత్రాలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా, లాల్ చౌక్‌లోని క్లాక్ టవర్ కాశ్మీర్ రాజకీయాల్లో ఎప్పుడూ ముఖ్యమైనది. ఐకానిక్ ప్రదేశంలో భారత జాతీయ జెండాను ఎగురవేయడం ఇది రెండో సంవత్సరం. 2022లో దేశ 73వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చరిత్రలో తొలిసారిగా, శ్రీనగర్‌లోని ప్రసిద్ధ లాల్ చౌక్ ప్రాంతంలోని క్లాక్ టవర్‌పై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గతేడాదితో పోలిస్తే ఈసారి లాల్‌చౌక్‌లో రద్దీ తక్కువగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలోని దుకాణాలు ఉన్నాయి.

# గోరఖ్‌పూర్‌లో 70 ఏళ్ల వ్యక్తితో 28 ఏళ్ల యువతి పెళ్లి

**గొరక్ పూర్ జనవరి 27 (ప్రజా మంటలు):** ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో 70 ఏళ్ల వ్యక్తి తన 28 ఏళ్ల కోడలును పెళ్లి చేసుకున్నాడు. వీరిద్దరి పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో



ఈ పెళ్లి చర్చనీయాంశంగా మారింది. జన్‌పాద్‌లోని బదల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన కేసు ఇది. ఇక్కడ, ఛపియా ఉమ్రావ్ గ్రామానికి చెందిన రాహిష్ కైలాష్ యాదవ్ (70 సంవత్సరాలు) తన కొడుకు కోడలు పూజ (28 సంవత్సరాలు)ని ఆలయంలో వివాహం చేసుకున్నాడు. 42 ఏళ్ల చిన్న అమ్మాయితో వృద్ధుడు పెళ్లి చేసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పుడు కొత్తగా పెళ్లయిన ఈ జంట ఆలయ వివాహానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు వైరల్‌గా మారడంతో ఆ ప్రాంతంలోనూ ఈ పెళ్లి చర్చనీయాంశంగా మారింది. మీడియా కథనాల ప్రకారం, ఛపియా గ్రామానికి చెందిన కైలాష్ యావద్ బదల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా ఉన్నాడని ఇక్కడ ప్రస్తావించాలి. అతని భార్య 12 ఏళ్ల క్రితం చనిపోయింది. నలుగురు పిల్లలలో కైలాష్ మూడవ కుమారుడి కోడలు పూజ, భర్త మరణం తర్వాత తన జీవితాన్ని వేరే చోటికి మార్చాలని ఆలోచిస్తోంది. అయితే వీటన్నింటి మధ్య పెళ్లికూతురుపై మామగారి గుండె ఝుల్లుమంది, వయసు, సమాజపు సంకెళ్లు తెంచుకుని ఇద్దరూ గుడికి వెళ్లి మళ్లీ ఏడు ప్రదక్షిణలు చేశారు.

# బండా స్టేషన్‌లోని హనుమాన్‌జీ ఆలయాన్ని కూల్చివేయాలని రైల్వే శాఖ నోటీసులు

## కోర్టు ఆదేశాలతో రైల్వే నోటీసు జారీ చేసింది : విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల ఆగ్రహం

**లక్నో జనవరి 27 (ప్రజా మంటలు):** ఉత్తరప్రదేశ్‌లోని బందా రైల్వే స్టేషన్‌లో వేల సంవత్సరాల నాటి హనుమాన్ దేవాలయం ఉంది. కోర్టు ఆదేశాల తర్వాత, ఆలయాన్ని ఖాళీ చేయాలని రైల్వే వ్యవస్థ నోటీసు ఇచ్చింది. హనుమాన్ ఆలయం వెలుపల ఒక నోటీసు వ్రాయబడింది, అందులో హనుమాన్ జీ స్వయంగా తన ఆలయాన్ని



కూల్చివేస్తాడు, లేకపోతే ఈ ఆలయాన్ని 15 రోజుల్లో కూల్చివేస్తానని పేర్కొంది. రైల్వే వారు నోటీసు ఇవ్వడంతో విశ్వహిందూ పరిషత్ ( కార్యకర్తలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. మొత్తం విషయం బండా జనపద్‌లోని కొత్వాలి ప్రాంతంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని ప్లాట్‌ఫారమ్ నంబర్ వన్. వేల ఏళ్ల నాటి హనుమాన్ ఆలయానికి జనవరి 24న అసిస్టెంట్ బోర్డు ఇంజనీర్ బండా నోటీసు జారీ చేశారు. బండ రైల్వే స్టేషన్ సర్క్యులేటింగ్ ఏరియా ప్లాట్‌ఫాం నెం.1లో 9.0 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మతపరమైన కట్టడాన్ని నిర్మించారని, దీనిని 15 రోజుల్లోగా తొలగించాలని, లేకుంటే ఆలయాన్ని రైల్వే వ్యవస్థ నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రైల్వే స్టేషన్ ఇన్‌చార్జి బండ, రైల్వేస్టేషన్ ఇన్‌చార్జి వై బండ, స్టేషన్ సూపరింటెండెంట్‌లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఝాన్సీ నుంచి మాణిక్‌పూర్ వరకు రైల్వే లైన్‌ను రెట్టింపు చేయాలని ప్రతిపాదన చేసినట్లు రైల్వే మేనేజర్ కృష్ణ కుష్వాహ తెలిపారు. దీని కింద బండ రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. స్టేషన్‌ను విస్తరించే సమయంలో ఈ ఆలయం అడ్డంకిగా మారవచ్చు. రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వెలుపల హనుమాన్ ఆలయం ఉంది. ఈ కారణంగానే ఆలయాన్ని తొలగించాలని రైల్వే శాఖ ఆదేశించింది. రైల్వే స్థలంలో ఆలయం ఉన్నందున ఆక్రమణలకు గురైన స్థలాన్ని తొలగిస్తామన్నారు. 15 రోజుల్లోగా ఆలయాన్ని తొలగించకుంటే రైల్వే వ్యవస్థ ద్వారా ఆలయాన్ని కూల్చివేస్తామని సిస్టమ్ నోటీసులో పేర్కొంది. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఘటనా స్థలానికి చేరుకుని నినాదాలు చేస్తూ ఆలయం వెలుపల నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడిలోని ఒక్క ఇటుక అయినా తీసినా ఫలితం తప్పదని హెచ్చరించింది.

# సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని పాకిస్థాన్‌కు భారత్ నోటీసు

**న్యూఢిల్లీ జనవరి 27 (ప్రజా మంటలు):** 1960 సింధు జలాల ఒప్పందాన్ని సవరించాలంటూ పాకిస్థాన్‌కు భారత్ నోటీసు జారీ చేసింది. శుక్రవారం ఈ సమాచారం ఇస్తూ, ఒప్పందాన్ని అమలు చేయడంపై ఇస్లామాబాద్ వైఖరి కారణంగా నోటీసు జారీ చేసినట్లు



ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జనవరి 25న ఇండస్ వాటర్ కమిషనర్ ఈ నోటీసు పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సింధు జలాల ఒప్పందం అమలులో భారతదేశం ఎల్లప్పుడూ బాధ్యతాయుతమైన భాగస్వామి. సోర్సెస్ ప్రకారం, "పాకిస్తాన్ చర్యలు సింధు జల ఒప్పందం యొక్క నిబంధనలు మరియు అమలును ప్రతికూలంగా ప్రభావితం చేశాయి మరియు దాని సవరణ కోసం సరైన నోటీసును జారీ చేయవలసి వచ్చింది. సింధు జల ఒప్పందం అనేది నీటి-భాగస్వామ్య ఏర్పాటు, దీనిపై 19 సెప్టెంబర్ 1960న అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మరియు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ కరాచీలో సంతకం చేశారు. అందులో బియాస్, రావి, సట్లెజ్, సింధు, చీనాబ్ మరియు జీలం అనే ఆరు నదుల నీటి పంపిణీ మరియు వినియోగం హక్కులు ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు ఈ ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించింది. ఒప్పందం ప్రకారం, కొన్ని మినహాయింపులు తప్ప, భారతదేశం తూర్పు నదుల జలాలను పరిమితులు లేకుండా ఉపయోగించుకోవచ్చు. భారతదేశానికి సంబంధించిన నిబంధనల ప్రకారం, రావి, సట్లెజ్ మరియు బియాస్ నదీ జలాలను రవాణా, విద్యుత్ మరియు వ్యవసాయం కోసం ఉపయోగించుకునే హక్కు భారతదేశానికి ఇవ్వబడింది. చట్టం యొక్క భౌతిక ఉల్లంఘనలను సరిచేయడానికి 90 రోజులలోపు ప్రభుత్వంతో కమ్యూనికేట్ చేయడానికి అవకాశం. %ఋ%లకు సంబంధించిన సాంకేతిక అభ్యంతరాలను పరిశోధించడానికి తటస్థ నిపుణుడిని నియమించాలని అభ్యర్థించింది. తరువాత 2016లో, పాకిస్తాన్ ఏకపక్షంగా అభ్యర్థనను ఉపసంహరించుకుంది మరియు దాని అభ్యంతరాలను మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ నిర్ణయించాలని ప్రతిపాదించింది. పాక్ ఏకపక్షంగా తీసుకున్న ఈ చర్య ఒప్పందంలోని ఆర్టికల్ 9లోని వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని ఉల్లంఘించడమేనని వర్గాలు తెలిపాయి. మూలాల ప్రకారం, రెండు సమాంతర ప్రక్రియల ప్రారంభాన్ని నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రపంచ బ్యాంకు స్వయంగా 2016లో అంగీకరించింది మరియు భారతదేశం-పాకిస్థాన్‌లు సామరస్యపూర్వకంగా నిష్క్రమించాలని అభ్యర్థించింది. 2017 మరియు 2022 మధ్య శాశ్వత ఇండస్ కమిషన్ యొక్క ఐదు సమావేశాల సందర్భంగా ఈ అంశంపై చర్చించడానికి పాకిస్తాన్ నిరాకరించింది. పరస్పర ఆమోదయోగ్యమైన మార్గాన్ని కనుగొనడానికి భారతదేశం పదేపదే ప్రయత్నించినప్పటికీ, పాకిస్తాన్ యొక్క నిరంతర పట్టుదలతో ప్రపంచ బ్యాంకు తటస్థ నిపుణుడు మరియు కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ప్రక్రియలను ప్రారంభించింది. ఇలాంటి సమస్యల యొక్క సమాంతర పరిశీలన సింధు జల ఒప్పందంలోని ఏ నిబంధన కింద కవర్ చేయబడదు. సింధు నదీ జలాల ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించిన దృష్ట్యా భారతదేశం సవరణ నోటీసును జారీ చేయాల్సి వచ్చిందని వర్గాలు తెలిపాయి.

# నటి జమున మృతికి సిఎం కెసిఆర్ సంతాపం

## సినీ పరిశ్రమకు తీరని లోటనన్న సిఎం : జమున మృతికి పలువురు మంత్రుల సంతాపం

**హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు):** అలనాటి నటి జమున మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమున



జ్ఞాపకాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. ఆమె మరణం సినీ పరిశ్రమకు తీరని లోటన్నారు. వందల చిత్రాల్లో నటించి తెలుగు వారి అభిమాన తారగా వెలుగొందారని చెప్పారు. తెలుగుతోపాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఎన్నో వైవిధ్యభరితమైన చిత్రాల్లో నటించి అశేష ప్రేక్షకాభిమానాన్ని పొందారన్నారు. సినీనటిగా కళాసేవకే పరిమితం కాకుండా ఎంపీగా ప్రజాసేవ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన జమున ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆమె భౌతికకాయాన్ని ఫిల్మ్ చాంబర్‌కు తరలించారు. ప్రముఖ సీనియర్ నటి జమున మృతికి తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ నటీమణి జమున మృతిచెందడం చిత్ర పరిశ్రమకు తీరని లోటు అన్నారు. ఆమె మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆయన అన్నారు. తెలుగు మాత్రమే కాకుండా తమిళ, కన్నడ, హిందీ సినిమాల్లో నటించి తెలుగు వారి స్థాయిని పెంచేందుకు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. జమున ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

సత్యభామగా అందరి హృదయాల్లో పదిలమైన సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు జమున మృతిపట్ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంతాపం తెలిపారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో దాదాపు 150కి పైగా సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేసుకున్నారని చెప్పారు. నటిగా ఆమె తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. సీనియర్ నటులు వరుసగా చనిపోతుండటం సినీ పరిశ్రమకు తీరని లోటుగా అభివర్ణించారు. జమున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థించారు. సినీనటి జమున మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమున మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు. వివిధ భాషలలో ఎక్కువ సినిమాలలో నటించడమే కాకుండా అగ్ర తారల పక్కన నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. జమున ఆత్మకు శాంతి చేకూరాలని భాగవంతుణ్ణి కోరుకున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రోడ్లు, విద్యుత్ సౌకర్యానికి నోచుకోని పల్లెలు

## పలుగ్రామాల్లో మంచినీటి సౌకర్యం సున్నా

**ఆదిలాబాద్,జనవరి27(ప్రజామంటలు):** జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల్లో సమస్యలు వేధిస్తున్నాయి. జిల్లాలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేకగిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌక్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి సరైన రోడ్డు సౌకర్యం కూడా లేదు. పల్లెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. రాళ్లతో నిండిన బాటలతో నడక సాగిస్తూ నానా పాట్లు పడుతున్నారు. ఆయా గూడాల్లోని గ్రామాల్లో ఒక్కగానొక్క బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. కుమ్రంభీమ్ జిల్లాలోని పలు గ్రామాలకు నేటికీ రహదారుల లేక ప్రజలు ఇతర గ్రామాలకు రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నారు.

దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు. రహదారులు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక చినుకు పడితే కాలు తీసి ముందుకు వేయలేని విధంగా బురద దారులు, వంతెనలు లేని అనేక గ్రామాల ప్రజలు వర్షాకాలం బాహ్య ప్రపంచానికి దూరం అవుతున్నారు. విద్యుత్ వెలుగులు, తాగు నీరు, రహదారులు వంటి సదుపా యాలు కొరవడిన గ్రామాల్లో ప్రజలు అవస్థలుపడటం పరిపాటిగా మారింది. మౌలిక సదుపాయాలు కొరవడి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న పల్లెలపై నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్తు వెలుగులకు నోచుకో లేదు.

# జాతీయ వార్తలు



# ప్రపంచకప్ హాకీ 2023లో భారత జట్టు ఓటమి

**భువనేశ్వర్ జనవరి 27 (ప్రజా మంటలు) :** ఒడిశా వేదికగా జరిగిన హాకీ ప్రపంచకప్ 2023 మ్యాచ్‌లో భారత జట్టు జపాన్‌ను ఓడించింది. బ్యాడ్ ఫామ్‌తో పోరాడుతున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చివర్లో రెండు గోల్స్ చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 8-0తో జపాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌కి ఇక పట్టింపు లేనట్లే. ఎందుకంటే క్రాస్‌ఓవర్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన భారత్ ఇప్పటికే క్వార్టర్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. భారత జట్టు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చింది కానీ చాలా ఆలస్యం అయింది. మూడు, నాలుగో క్వార్టర్లలో భారత్ చెరో నాలుగు గోల్స్ చేసింది. హర్మన్‌ప్రీత్ 46వ మరియు 59వ నిమిషాల్లో పెనాల్టీ కార్నర్‌ల నుండి గోల్స్ చేశాడు, ఇది పేలవమైన ఫామ్ తర్వాత అతని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. 23 ఏళ్ల అభిషేక్ కూడా భారత్ తరఫున 36, 44 నిమిషాల్లో ఫీల్డ్ గోల్స్ చేశాడు. అతడితో పాటు మన్‌దీప్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, మన్‌ప్రీత్ సింగ్, సుఖ్‌జిత్ సింగ్ గోల్స్ చేశారు. తొలి అర్ధభాగంలో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. మూడో క్వార్టర్‌లో నాలుగు గోల్స్ చేసిన భారత్ నాలుగో క్వార్టర్‌లోనూ నాలుగు గోల్స్ చేసింది. బిర్సా ముండా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చారు. తొలి క్వార్టర్‌లో భారత్ బలంగా దాడి చేసి 12వ నిమిషంలో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది కానీ హర్మన్‌ప్రీత్ గోల్ చేయలేకపోయింది. రెండో క్వార్టర్‌లో జపాన్‌కు లభించిన రెండు పెనాల్టీ కార్నర్‌లు కూడా విఫలమయ్యాయి. హాఫ్ టైమ్ వరకు, భారత్ ప్రత్యర్థి గోల్‌పై 16 దాడులు చేయగా, జపాన్ జట్టు ఏ టీమ్ గోల్ చేయలేకపోయింది.

# జమ్మూ కాశ్మీర్‌లో రాహుల్ గాంధీ భారత పర్యటనపై నిషేధం!

**శ్రీనగర్ జనవరి 27 (ప్రజా మంటలు):** రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఇండియా జాదో యాత్ర జమ్మూకశ్మీర్‌లోని బనిహాల్‌కు చేరుకుంది. ఇక్కడికి చేరుకున్న తర్వాత, ఈ ప్రయాణం నిషేధించబడింది. ఈ యాత్రపై నిషేధం వెనుక కారణాలను కూడా కాంగ్రెస్ వెల్లడించింది.



సరైన భద్రత కల్పించనందునే యాత్రను నిలిపివేశామని, భద్రత లేకుండా ప్రయాణం చేయడం ప్రమాదకరమని కాంగ్రెస్ పేర్కొంది. ఈ విషయమై రాహుల్ గాంధీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. భద్రతకు సంబంధించి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ భారత్ జాదో యాత్ర సందర్భంగా భద్రతలో తీవ్ర లోపం జరిగిందని అన్నారు. కాశ్మీర్‌లోని బనిహాల్‌లో జాడో యాత్ర సందర్భంగా భద్రతలో తీవ్ర లోపం ఏర్పడిందని ఆయన అన్నారు. డి-ఏరియా నుంచి భద్రతా సిబ్బందిని అకస్మాత్తుగా వెనక్కి తీసుకున్నారు. ఈ ఆర్డర్ ఎవరు ఇచ్చారు? ఈ లోపానికి బాధ్యులైన అధికారులే బాధ్యత వహించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మాట్లాడుతూ, ఖాజీగుండ్‌లో భద్రతలో తీవ్ర లోపంపై రాహుల్ గాంధీ ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు అనంత్‌నాగ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారని, దీంతో చివరి నిమిషంలో తన ప్రణాళికను మార్చుకోవాల్సి వచ్చిందని అన్నారు. అదే సమయంలో, రాహుల్ గాంధీ నేతృత్వంలోని జమ్మూ-కశ్మీర్ పరిపాలన భారత్ జాదో యాత్రకు భద్రత కల్పించడంలో విఫలమైందని జమ్మూ-కశ్మీర్ మరియు లడఖ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రజినీ పాటిల్ అన్నారు. భద్రతా లోపం కేంద్రపాలిత ప్రాంత పరిపాలన యొక్క అనాలోచిత మరియు సంసిద్ధత లేని వైఖరిని చూపుతుంది.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై కార్పోరేటర్ ఫిర్యాదు

**హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు):** తెలంగాణ గవర్నర్ తమిళిసైను అగౌరవపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సరూర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు అందింది. సరూర్ నగర్ కార్పోరేటర్ ఆకుల శ్రీవాణి ఫిర్యాదు చేశారు. ఒక మహిళా గవర్నర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు యావత్ మహిళా లోకం పైన వ్యాఖ్యలుగా భావిస్తున్నట్టు శ్రీవాణి పేర్కొన్నారు. అది అందరిని అవమనపరచడమేనన్నారు. ఇలాంటి మూర్ఖుడు ప్రజా



ప్రతినిధిగా ఉండడానికి వీలు లేదన్నారు. తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల శ్రీవాణి డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో గురునాథ్‌రెడ్డి చేరిక

## పిసిసి చీఫ్‌తో భేటీ అయిన బిఆర్ఎస్ నేత

**హైదరాబాద్,జనవరి27(ప్రజామంటలు):** బీఆర్ఎస్ సీనియర్ నేతతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి భేటీ కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డితో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న గురునాథ్ రెడ్డిని రేవంత్ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గురునాథ్ రెడ్డితో పాటు కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ముద్దప్ప సైతం కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలుస్తోంది. గురునాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా 7 సార్లు పని చేశారు. గత ఎన్నికల్లో సైతం టీఆర్ఎస్ గెలుపులో ఆయన కీలక పాత్ర పోషించారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌పై గురునాథ్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు.



జనగామ పట్టణంలోని బాణపురం కాలనీవాసుల ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మాగాంధి విగ్రహ ఆవిష్కరణ.

## సినీ నటి జమున మృతి పట్ల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలి సంతాపం



**జగిత్యాల జనవరి 27 (ప్రజామంటలు):** సినీ నటి జమున మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున రాజమండ్రి నుండి 1989లో లోకసభ ఎంపీగా పని చేశారని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతో జమునకు విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీతో సత్సంబంధాలు కొనసాగించారని అన్నారు. జమున కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ధన్వంతరి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సూర్య భగవాన్ శోభాయాత్ర.

**జగిత్యాల జనవరి 27 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో ని శ్రీ ధన్వంతరి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సూర్య భగవాన్ శోభాయాత్ర పలు వీధుల గుండా



తిరుగుతున్న సందర్భంగా డా. భోగ శ్రావణి ప్రవీణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సూర్య భగవానుడు ప్రపంచానికి మొదటి దైవం ఆరోగ్య దైవమని సమస్త ప్రజలకు వెలుగునిచ్చే ప్రత్యక్ష దైవం శ్రీ సూర్య నారాయణ స్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేశ నాయకుల సేవలు చిరస్మరణీయం

**ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. శశికళరెడ్డి**

**సికింద్రాబాద్ జనవరి 27 ( ప్రజామంటలు):** భారతదేశానికి స్వాతంత్రంతో పాటు ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని అందించిన దేశ నేతల సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, దేశ నాయకుల త్యాగాన్ని మనం ఎప్పటికీ



మరవకూడదని ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళరెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉస్మానియా మెడికల్ కాలేజీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.... త్యాగధనుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ నేతల అడుగుజాడల్లో నడవాలి

**ప్రముఖ సినీ రచయిత పింగళి చైతన్య**

**సికింద్రాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** దేశానికి అటు స్వాతంత్ర్యం, ఇటు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన దేశనాయకుల సేవలను చిరస్థాయిగా స్మరించుకోవాలని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలుగు కథ,




సినిమా రచయిత్రి పింగళి చైతన్య పిలుపు నిచ్చారు. పద్మారావునగర్ లోని యూరో కిడ్స్ స్కూల్ లో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్తార్ విద్యావతి, కరస్పాండెంట్ థామస్ ఉదయ్ కుమార్, స్కూల్ టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి వ్యాఖ్యలు అర్థ రహితం

**రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

**రాయికల్ జనవరి 27 (ప్రజామంటలు):** మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలకు పద్మశాలిలకే కేటాయించిన ఘనత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కే దక్కుతుందని అంతే కాకుండా రాయికల్ మున్సిపాలిటీ లో 12 కౌన్సిల్ స్థానాలు ఉంటే అందులో 4 సీట్లను పద్మశాలీలకే కేటాయించి గెలిపించుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనట్టుగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా పద్మశాలీ బిడ్డ నైన నన్ను ఎలక్షన్ కన్నా ముందే ప్రకటించి పద్మశాలీలపై తనకున్న ప్రేమను చాటి చెప్పిన నాయకులు ఎమ్మెల్యే సంజయ్ అని అన్నారు. రాయికల్ మండలానికి బీసీ వర్గానికి చెందిన పద్మశాలి బిడ్డనైన నన్ను 3 సంవత్సరాల పాటు టీఆరెస్ మండల అధ్యక్షులు గా, మరో పద్మశాలి వర్గానికి చెందిన ఎలిగేటి అనిల్ కుమార్ ను మున్సిపల్ ఏర్పడే వరకు మండల యూత్ అధ్యక్షునిగా, ప్రస్తుతం పట్టణ యూత్ అధ్యక్షునిగా పద్మశాలీ నే కొనసాగిస్తున్నారు. ఇలా పార్టీ పదవులో కూడా పద్మశాలీ లకు పెద్ద పీట వేశారు. ఇక అభివృద్ధి నిధుల విషయంలో ముఖ్యంగా పద్మశాలీ భవనాలకు ఏపార్టీ, ఏ నాయకుడు ఇవ్వని విధంగా 80 లక్షల నిధులు మంజూరు చేయటంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాత్ర వెలకట్టలేనిదని అంతేకాకుండా వ్యక్తిగత విమర్శలకు ఎమ్మెల్యే ఎప్పుడూ దూరంగా ఉంటారని అన్నారు. కేవలం పద్మశాలీలకే బీసీ, ఎస్సి, ఎస్టి వర్గ నాయకుల ఇళ్లల్లో కలియ తిరిగిన నాయకులు ఎమ్మెల్యే




సంజయ్ కుమార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, శ్రీరాముల సువర్ణ సత్యానారాయణ, ఎలిగేటి లతిక అనిల్ కుమార్, వల్లకొండ మహేష్ గౌడ్, మరాంపెల్లి సాయికుమార్, కన్నాక మహేందర్, తురగ శ్రీధర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిని నటిమణి జెమున మరణం సిని కళా రంగానికి తీరని లోటు

**గడిపె మల్లేశ్ టివి రేడియో జానపద గాయకులు**

**హుస్నాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** అలనాటి సినీ నటి మణి జమున చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం మరణించారని టివి, రేడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమున హుస్నాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన బహిరంగ సభకు వచ్చిన సందర్భంగా జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఆమె మరణం సినీ పరిశ్రమకు అత్యంత తీరని లోటన్నారు. వందల చిత్రాల్లో నటించి తెలుగువారి అభిమాన తారగా వెలుగొందారని తెలుగుతోపాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఎన్నో వైవిధ్య భరితమైన చిత్రాల్లో నటించి అశేష ప్రేక్షకాభిమానాన్ని జెమున పొందారన్నారు. జెమున ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళాకారిణిగా అభ్యుదయ భావాలు కలిగిన జమున సినీ నటిగా కళా సేవకే పరిమితం కాకుండా ఎంపి గా ప్రజాసేవ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రేక్షకుల హృదయాల్లో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న జమున ఆత్మకు శాంతి కలగాలని గడిపె మల్లేశ్ అన్నారు. సంతాపం తెలిపిన వారిలో హుస్నాబాద్ ప్రాంత కళాకారులు వరుకోలు కళా చందర్, నన్నే అజయ్ కుమార్, పిట్టల తిరుపతి, గజ్జెల కనకయ్య,



కునుసోత్ భద్రు నాయక్, తిప్పర్తి శ్రీనివాస్, జాల ఆగయ్య, ఖాత ఏలీష్, కర్నాల శంకర్, కె.యస్. చారి, నారోజు చంద్రమౌళి, వలువోజు జగదీశ్వరా చారి, దుద్దేల సమ్మయ్య, గుగులోతు స్వామి నాయక్, బత్తుల బాబు, చెంచెల తిరుపతి, చింతకింది కుమార్, తదితరులు సంతాపం తెలిపారు.

## అక్రమ బదిలీలను రద్దు చేయాలి

**జనగామ జనవరి 27 (ప్రజామంటలు):** ఉపాధ్యాయుల అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా, ప్రాతినిధ్యాల ఫలితంగా ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులకు షెడ్యూల్ ఒకవైపు విడుదల చేస్తూ, పారదర్శకంగా నిర్వహిస్తామని సహకరించాలని ఒకవైపు చెబుతూ దొడ్డి దారిన, కౌన్సిలింగ్ కు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటని టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు పి. చంద్ర శేఖర్ రావు విమర్శించారు. శుక్రవారం బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన గైడ్ లైన్స్ పై అవగాహన కార్యక్ర మంలో మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఉపాధ్యాయులు ఎంతో



కాలంగా ఎదురుచూస్తు న్నారని, ఈ దశలో పైరవీలకు పీటవేస్తూ, దొడ్డి దారిన బదిలీలు జరపడం కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడవడమేనని, న్యాయంగా ఉపాధ్యాయులకు రావలసిన సౌకర్యాలను గద్దల్లా తన్నుకుపోతున్నారని, డబ్బు, పైరవీలు రాజ్యామేలు తున్నాయని ఇది తీవ్రంగా పరిగణించాలని, పెద్దల కనుసైగలలోనే ఇవన్ని జరుగుతున్నాయని, ఒకవైపు పారదర్శకత అని చెబుతూ ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏవిధంగా సమర్థించుకుంటుందని అన్నారు. అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేసి పారదర్శకంగా బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతుల సీనియారిటీ జాబితాల తయారీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, కార్యదర్శుల సుధీర్ రెడ్డి, మదూరి వెంకటేశ్, శ్రీహరి, నాగరాజు, కృష్ణమూర్తి, శ్రీధర్, కనకయ్య, జంపయ్య, కనకయ్యల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఈపీఎఫ్ "నిధి ఆప్కే నికట్" సమావేశం

**జగిత్యాల జనవరి 27 (ప్రజామంటలు):** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ దేశావ్యాప్తంగా 700ల జిల్లాలలో ఉద్యోగుల సంస్యల పరిష్కారం కొరకు "నిధి ఆప్కే నికట్" అనే కార్యక్రమం లో భాగంగా, జగిత్యాల మున్సిపల్ సమావేశ మందిరంలో వివిధ సంస్థల ఉద్యోగులకు అవగాహన కల్పించారు. వివిధ సంస్థల ఉద్యోగులు భవిష్య నిధి ఖాతాల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేశారు. భవిష్య నిధి లో ఖాతా తెరవడం ఉపాధి కల్పించే సంస్థల బాధ్యత అని, ఇది ప్రభుత్వం జాతీయ భద్రతలో భాగంగా కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేస్తుందని అధికారులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇక నుండి ప్రతి నెలా జిల్లా స్థాయిలో నిర్వహించ నున్నట్లు వీరు తెలిపారు. ఇందులో పాల్గొన్న ఎన్ఫోర్స్మెంట్ అకౌంట్స్ అధికారి ఎన్ మహేశ్, సీనియర్ సామాజిక భద్రత సహాయ అధికారి ఎన్ రమేశ్, జూనియర్ భద్రత సహాయ అధికారి నరేశ్ లు సమస్యలపై వచ్చిన అంధరి సమస్యలకు తగిన పరిష్కారం చూపించారు. భవిష్య నిధికి సంభందించిన ఎలాంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకవస్తే, వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఇందులో వివిధ బీడీ కార్మిక నాయకులు, మున్సిపల్ కార్మిక నాయకులు, విద్యాసంస్థల




యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కార్మికులు తమ సమస్యలను వీరి దృష్టికి తీసుకరాగా తగిన పరిష్కారం చూపారు.

## భవిత డిజేబుల్ స్కూల్‌కి కుర్చీలు, బోర్డు, ఆట వస్తువుల పంపిణీ

**జనగామ జనవరి 27 (ప్రజామంటలు):** జనగామలోని భవిత స్కూల్ అంగవైకల్యం గల విద్యార్థిని విద్యార్థులకు పిల్లలకు అవసరమై కుర్చీలు, బోర్డులు పిల్లలకు ఆట వస్తువులు తదితర వస్తువుల భవిత స్కూల్, లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో ఇరుకుల సాయి కిషోర్ పుట్టినరోజు సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి. డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, తక్షణ పూర్వ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్, లైన్ గోడిశాల శివరామకృష్ణ, లయన్ నాగమల్ల సంతోష్ లయన్ పులిగిల్ల సంజయ్, లయన్ పరుష సిద్దయ్య పాల్గొన్నారు.



## అజ్మీర్ దర్గాకు చాదర్‌ను పంపించిన మంత్రి తలసాని

**సికింద్రాబాద్, జనవరి 27 (ప్రజామంటలు):** అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో చాదర్ ను పంపించారు. శు



క్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద రాజస్థాన్ లోని అజ్మీర్ దర్గాకు వెళ్ళే ముస్లీం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 28 వ తేదీన దర్గాలో చాదర్ ను సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, షేక్ షాబుద్దిన్, మహ్మద్ అబ్బాస్, ముఖ్రం, అక్బర్, రజాక్ తదితరులు ఉన్నారు.

## నరేంద్ర మోదీ పరీక్షపై చర్చ లైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలి

**నర్మెట్ట జనవరి 27 (ప్రజామంటలు):** ప్రధానమంత్రి నరేంద్ర మోది పరీక్ష పై చర్చ కార్యక్రమంలో భాగంగా నర్మెట మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్లో పరీక్ష



పై చర్చ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. విద్యార్థులకు సంబంధించిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాన్ని ప్రతి విద్యార్థి చదవాలని, భారతదేశంలో పరీక్షలు రాసే హై స్కూల్, ఇంటర్ విద్యార్థుల ఒత్తిళ్లు తగ్గించడానికి మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చి, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని వీక్షించారు. పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలనే అంశాలపై మార్గదర్శనం చేసి, పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు స్కూల్ ప్రిన్సిపల్ శరత్, ఇంచార్జ్ సదానందం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలురాజు, బూత్ అధ్యక్షులు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ముఖేష్ రెడ్డి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

**మహాదేవపూర్ జనవరి 27 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో సూరారం గ్రామం జవ్వాజి సమ్మయ్య అనారోగ్యాలతో



మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహాదేవపూర్ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు తల్లి కోట లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, చల్లూరి మధు జడ్పిటిసి గుడాల అరుణ, ఆదివాసి సంఘ రాష్ట్ర నాయకులు బచ్చల ఎర్రయ్య, నేతకాని మహార్, సంగం జిల్లా అధ్యక్షుడు అంతర్గం రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు బౌతు రమేష్, గోగుల నాగేందర్, మధు, బీసీ సంఘ మంథని ఇంచార్జ్ తుర్కి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంరక్షణ పక్షోత్సవాలు

**కోరుట్ల జనవరి 27 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామం నందు ప్రాథమిక పశు వైద్య కేంద్రం మాదాపూర్ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ పక్షోత్సవాలను జడ్పీహెచ్ఎస్ స్కూల్ మాదాపూర్ నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు జంతువులు మరియు పక్షుల పరిరక్షణ గురించి




అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. మరియు జంతు సంరక్షణ గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. గెలిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాదాపూర్ పశు వైద్యాధికారి డాక్టర్ డి. హిమజ, లైఫ్ స్టాక్ అసిస్టెంట్ మహమ్మద్ ఆజం ఖాన్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు స్కూల్ అసిస్టెంట్ గురు మంత్రుల మూర్తి, మాదాపూర్ గ్రామ సర్పంచ్ రాజేష్, పశు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కంటి వెలుగు పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ తోట నారాయణ

**కోరుట్ల జనవరి 27 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఎంపీపీ తోట నారాయణ కంటి వెలుగు పథకం కార్యక్రమాన్ని ప్రారంభించడం



జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ తోట నారాయణ మాట్లాడుతూ కంటి వెలుగు పథకం దేశంలోనే ఒక అద్భుతమైన పథకం అని కొనియాడారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా కంటి వెలుగు పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అమ్మాయి దొర, ఉప సర్పంచ్ గంగ నరసయ్య, కార్యదర్శి పృధ్వి, ఇతర నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

**మానకొండూర్ జనవరి 27 (ప్రజామంటలు):** మానకొండూర్ ఎంపీపీ భర్త శ్రీనివాస్ రెడ్డి పంచాయతీరాజ్ ఏఈ దళితుడైన తిరుపతి పట్ల దురుసుగా ప్రవర్తించిన తీరు పట్ల టిఆర్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని



కోరుతూ నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

## నిట్ అలుమ్ని అసోసియేషన్ వరంగల్ చాప్టర్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

**హన్మకొండ జనవరి 27 (ప్రజామంటలు):** అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ రామశేషు , చంద్రగిరి శ్రీనివాస్, అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎ. వేణువినోద్, కార్యదర్శి నిట్ నిట్ అలుమ్ని



అసోసియేషన్, వరంగల్ చాప్టర్సమక్షంలో నిట్ వరంగల్ అలుమ్ని అసోసియేషన్ – వరంగల్ చాప్టర్ 2023 క్యాలెండర్‌ను నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ వి రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓపెన్ టాక్ అనే కొత్త పూర్వ విద్యార్థుల ఇంటరాక్టివ్ సిరీస్ కూడా ప్రారంభమైంది. ప్రతి నెల, ప్రముఖ పూర్వ విద్యార్థులు వివిధ అంశాలపై విద్యార్థులతో సంభాషించనున్నట్లు ఈ సందర్భంగా అన్నారు. ఓపెన్ టాక్ మొదటి సెషన్ లో మాజీ డిజి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ టి. కృష్ణ ప్రసాద్,( తెలంగాణ) కూడా పాల్గొన్నారు. తదనంతరం పేరిణి నాట్యం జే. రతన్ కుమార్ (జాతీయ ఫేమ్) చేత ప్రదర్శించబడుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ నేత వేదప్రకాశ్ ఆద్వర్యంలో జండా వందనం

**సికింద్రాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బన్సీలాల్ పేట కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.




బోయగూడ లోని మెడ్ ప్లస్ మెడికల్ వద్ద నిర్వహించిన వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ ఏబీ వేద ప్రకాశ్, ప్రతాప్ యాదవ్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం ప్రభాకర్, డా. శివకుమార్ లాల్, విట్టల్, లక్ష్మన్ రావు, పి. చంద్రశేఖర్, శ్రవణ్ రమేశ్ బాబు, ఐత చిరంజీవి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా సీపీఆర్ ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

**గుండెపోటు వచ్చిన వారిని కాపాడవచ్చు**

**సీపీఆర్ అవేర్నెస్ లో గవర్నర్ తమిళ సై**

**సికింద్రాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా కార్డియో ఫల్మనరీ రీసాసిటేషన్ (సీపీఆర్) పద్దతిని నేర్చుకోవాలని, దీనివలన మనం అత్యవసర పరిస్థితుల్లో ఎదుటి వారి ప్రాణాలను కాపాడినవారమవుతామని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ అన్నారు. గాంధీ అలుమ్ని ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సీపీఆర్ అవగాహన వర్క్షాప్ కు హాజరైన ఆమె మాట్లాడుతూ.... నిన్న న్యూస్ పేపర్ లో గాంధీలో సీపీఆర్ ట్రైనింగ్ ఇస్తున్నారని తెలుసుకొని తన షెడ్యూల్ లో విజిటింగ్ ప్రోగ్రాం లేకున్నప్పటికీ తానే చొరవ తీసుకొని ఈరోజు గాంధీకి వచ్చానని పేర్కొన్నారు. సడెన్ గా కార్డియక్ అరెస్ట్ కు గురైన వారి ప్రాణాలను సీపీఆర్ పద్దతిని ఉపయోగించి కాపాడవచ్చన్నారు. సీపీఆర్ అంటే పెద్ద విద్య ఏమీ కాదని, అత్యవసర సమయంలో క్షణం ఆలస్యం చేయకుండా మన రెండు చేతులతో కార్డియక్ అరెస్ట్ కు గురైన వారి ఛాతీపై 120 సార్లు గట్టిగా నొక్కడమే నని అన్నారు. గతంలో తాను విమాన ప్రయాణం చేసే సమయంలో ఒక వ్యక్తికి హార్ట్ ఎటాక్ వస్తే తానే సీపీఆర్ చేసి బతికించానని చెప్పారు. ఆ తర్వాత ఆ వ్యక్తి తనను కలిసి తాను పోలీస్ ఆఫీసర్ అని , ప్రాణాలను కాపాడినందుకు థాంక్స్ చెప్పాడని గవర్నర్ తన అనుభవాలను వివరించారు. అమెరికాలో 60 శాతం మందికి సీపీఆర్ గురించి తెలుసునని, కాని ఇండియాలో కేవలం 2 నుంచి 3 శాతం మందికి మాత్రమే దీని గురించి అవగాహన ఉందన్నారు. ఈసందర్భంగా 1125 మంది పోలీసులు, నర్సింగ్ స్టూడెంట్స్, వాలంటీర్లకు సీపీఆర్ పై ఒక గంట చొప్పున శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఆర్ ప్రోగ్రాం నిర్వాహకులు గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్ని అసోసియేషన్, గ్లోబల్ అలయెన్స్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులతో పాటు డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, డాక్టర్ నాగార్జున చక్రవర్తి, డా. రాజశేఖర్, డా. రవీందర్ సురకంటి, వేమూరి మూర్తి, డా. జి.ఆర్.





లింగమూర్తి, డా. ఎ.వి. రత్నం, డా. మహేశ్వర్ రెడ్డి, గోపాలపురం ఏసీపీ సుధీర్, చిలకలగూడ ఇన్స్పెక్టర్ నరేశ్, జనహిత సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## షటిల్ డబుల్స్ అవుట్ డోర్ ఇంటర్ జోన్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన సికింద్రాబాద్ షటిల్ రైడర్స్

**సికింద్రాబాద్ జనవరి 27 (ప్రజామంటలు):** రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని పద్మారావు నగర్ లోని అభినవ్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ డబుల్స్ అవుట్‌డోర్ ఇంటర్ జోన్ టోర్నమెంట్‌లో చిలకలగూడ నాగులూరి పార్కుకు చెందిన సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ విజేతగా నిలిచింది. 16 జట్లు పాల్గొన్న టోర్నమెంట్ ఫైనల్‌లో అభినవ్ నగర్ యూత్ అసోషియేషన్ కు చెందిన పాపారావు, నాగరాజులపై సికింద్రాబాద్ షటిల్ రైడర్స్ కు చెందిన శ్రీనివాస్, రాంబాబులు 21-19 తో విజయం సాధించి టోర్నమెంట్ విజేతలుగా నిలిచారు. డాక్టర్ బట్టు, పాపారావులు బెస్ట్ ప్లేయర్ అవార్డులు గెలుచుకున్నారు. సుధీర్, కృష్ణ, ప్రసాద్ గౌడ్, మోహన్ రంగాలు అంపైర్లుగా వ్యవహరించారు. అనయ్ షటిల్ కోర్టు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అభినవ్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ప్రతినిధులు సుధీర్, ప్రసాద్ గౌడ్, హైదరాబాద్ జర్నలిస్ట్ అసోషియేషన్ (హెచ్‌యుజే)



నగర అధ్యక్షుడు చంద్రశేఖర్ లు బహుమతులను అందించి విజేతలను అభినందించారు.

# దళితబంధు కోసం ఎదురుచూపు

**పెరుగుతున్న లబ్దిదారుల జాబితా**

**కామారెడ్డి,జనవరి27(ప్రజా మంటలు):** రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకం కింద లబ్దిదారుడు కుటుంబానికి ఇచ్చే రూ.10 లక్షలతో పరిశ్రమలు, వ్యాపారాలు, వివిధ వృత్తులను ఏర్పాటుచేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఇప్పటికే 30 రకాల వ్యాపారాలు, వృత్తులకు సంబంధించి జాబితాను ప్రభుత్వం రూపొందించింది. అయితే దళితబంధు కోసం జాబితా పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ తమకు పథకం కింద సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం వేయిమంది వరకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఎంపిక తలనొప్పిగా మారింది. మరోవైపు పథకం కూడా ముందుకు సాగడం లేదు. నిధుల లేమితో పథకం కింద ఎంపికయిన వారికి కూడా నిధులు మంజూరు కాలేదని తెలుస్తోంది. దీంతో స్థానిక నేతలపై ఒత్తిడి పెంచారు. పథకంలో ఇందులో మినీ డెయిరీ, పందిరి కూరగాయల సాగు, వరినాటు యంత్రాలు, వేప నూనె, పిండి తయారీ, ఆటో ట్రాలీ, వ్యవసాయసాగు కోసం యంత్ర పరికరాల అమ్మకం, మట్టి ఇటుకల తయారీ, ట్రాక్టర్ ట్రాలీ, కోడి పిల్లల పెంపకం, 7 సీటర్ ఆటో, విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల దుకాణం, పెంట్ హౌస్, డెకరేషన్, లైటింగ్, సౌండ్‌సిస్టం, మడిగెల నిర్మాణం, వ్యాపారం, ఆయిల్‌మిల్, పిండి గిర్ని, ఎలకా?ట్రనిక్ పరికరాల అమ్మకం, డయాగ్నోస్టిక్ ల్యాబ్, మెడికల్ షాపు, హార్డ్‌వేర్, శానిటరీ దుకాణం, సిమెంట్, ఇటుకలు, రింగుల తయారీ తదితర అంశాలను పొందు పరిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతీ నియోజకవర్గంలో మొదటి విడత కింద 100 యూనిట్లను మంజూరు చేయగా లబ్దిదారులను గుర్తించే ప్రక్రియ చేపడుతున్నారు. ఇప్పటికే లబ్దిదారుల ఎంపికపై సర్వే నిర్వహించి



దళితకుటుంబాల వివరాలను సేకరించారు. జిల్లాలో కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లోనూ దళితబంధును అమలుచేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రతీ నియోజకవర్గంలో వంద యూనిట్లు మంజూరు చేయనున్నారు. నియోజకవర్గానికి 100 మంది చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఆయా చోట్ల మండలాల వారిగా ఎస్సీ జనాభా కుటుంబాల సంఖ్య తదితర సమాచారాన్ని సమగ్ర కుటుంబసర్వే నుంచి సేకరించారు.

## ఆర్టీసీ కార్గో సేవల్లో స్పీడ్ సర్వీస్

**కొత్త విధానం తీసుకొచ్చిన సంస్థ**

**హైదరాబాద్,జనవరి27(ప్రజా మంటలు) :** ఆర్టీసీ కార్గో సేవల్లో స్పీడ్ పెంచాలని నిర్ణయించారు. సరికొత్త ప్రొడక్ట్ లాంచ్ చేయబోతున్నామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఏఎమ్ టు పీఎమ్, పీఎమ్ టు ఏఎమ్ అనే ఓ పేరుతో లాజిస్టిక్ సేవలు మరింత విస్తృతం చేస్తున్నామని ప్రకటించారు. మధ్యాహ్నం 12 గంటలకు పార్సిల్ బుక్ చేస్తే రాత్రి 9 గంటల వరకు పార్సిల్ చేరుతుందని చెప్పారు. రాత్రి 9 గంటల వరకు పార్సిల్ బుక్ చేస్తే మళ్ళీ మరుసటి రోజు 12గంటల వరకు పార్సిల్ చేరే విధంగా కొత్త సర్వీస్ అందుబాటులో తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. దాంతో పాటు 1 కేజీ పార్సిల్ కు సర్వీస్ ఛార్జి కూడా తక్కువ ధరకు పంపేల అవకాశం ఇస్తున్నామన్నారు. 2020 జూన్ లో కార్గో సర్వీసులు చేపట్టామని, ఇప్పుడు లాజిస్టిక్ ను ఇంకా విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 192 లాజిస్టిక్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయన్న సజ్జనార్.. 10 టన్నుల క్లోజ్ వాహనాలు, 10 టన్నుల ఓపెన్ వెహికిల్ ఉన్నాయని చెప్పారు. ఈ కార్గో సేవలు మహారాష్ట్ర, ఏపీ, కర్ణాటక వరకు నడుస్తున్నాయని సజ్జనార్ అన్నారు. ఏపీ, తెలంగాణలో ఈ సేవలు భాగస్వామ్యంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అంగని వాడి కేంద్రంలో సరుకులు దీని ద్వారా సమయానికి అందుతున్నాయన్నారు. ప్రభుత్వ శాఖలు సైతం తమ లాజిస్టిక్ సేవలు బాగా ఉపయోగించు కుంటున్నాయని చెప్పారు. కార్గో పార్సిల్ ద్వారా మొదటి ఏడాది రూ.36 కోట్లు, రెండో ఏడాది రూ. 67.90 కోట్ల ఆదాయం వచ్చిందని స్పష్టం చేశారు. ఈ లాజిస్టిక్ సేవల ద్వారా మరింత ఆదాయం వస్తుందని ఆశిస్తున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రూ. 99తో పార్సిల్ సదుపాయం తీసుకొచ్చామని, వాహనాలను కూడా పెంచే ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

## వేములవాడలో కొనసాగిన రద్దీ

**వరుస సెలవులతో భక్తుల రాక**

**వేములవాడ,జనవరి27(ప్రజా మంటలు) :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుసగా వసంతపంచమి, శుక్రవారంతో పాటు శనివారం రథసప్తమి కావడంతో దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. ప్రతి పండగనాడు ఇక్కడ రాజన్నను దర్శించయుకోవడం ఆనవాయితీ. దీంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఎవరికి కూడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని ఇవో తెలిపారు. స్వామి వారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ఆలయం, ఆలయ పరిసరాలు, పట్టణ పురవీధులు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయమే భక్తుల గుండంలో స్నానాలు ఆచరించి దర్శనం కోసం బారులు తీరడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగిపోయింది. పెద్దఎత్తున స్వామి వారి దర్శనం కోసం తరలి వచ్చిన భక్తులు ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కోడెల మొక్కులు చెల్లించుకొని తరించారు. ఆలయంలోని ఉప ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న తరువాత భక్తులు భీమేశ్వరాలయం దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు బద్దిపోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి నైవేద్యంతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయ పరిసరాలు భక్తులతో నిండుకున్నాయి.

## ఆస్పత్రిలో కరెంట్ షాక్‌తో పేషెంట్ మృతి

**ములుగు,జనవరి27(ప్రజా మంటలు) :** ములుగు ఏరియా ప్రభుత్వాసుపత్రిలో దారుణం జరిగింది. ఆస్పత్రిలో కరెంట్ షాక్‌తో పేషెంట్ మార్త రమేష్(40) మృతి చెందాడు. బాత్రూమ్ అనుకొని పవర్ సప్లయ్ రూంలోకి వెళ్ళిన పేషెంట్.. కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు రమేష్ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. వైద్యులు పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రాజకీయాల్లో 25 ఏళ్ల ప్రస్థానం

**గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన విజయశాంతి**

**హైదరాబాద్,జనవరి27(ప్రజా మంటలు) :** రాజకీయాల్లోకి వచ్చి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా నాంపల్లి గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బీజేపీ నాయకురాలు విజయశాంతి నివాళులర్పించారు. ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ విజయశాంతి రాజకీయాల్లోకి ప్రవేశించి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. 1998 జనవరి 26న రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. మొదట్లో బీజేపీలో చేరారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడంతో బీజేపీ నుంచి తప్పుకుని 2005లో తల్లి తెలంగాణ పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నాలుగేళ్లకు తన పార్టీని టీఆర్ఎస్‌లో కలిపేశారు. 2009 ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి, గెలిచి ఎంపీ అయ్యారు. కొన్ని ప్రతికూల పరిణామాలతో ఆమె టీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. 2014లో కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి... అక్కడా ఇమడలేకపోయారు. 2020లో విజయశాంతి మళ్లీ బీజేపీ గూటికే చేరారు.

## టిక్కెట్లు అమ్ముకునే పనిలో రేవంత్: ఎమ్మెల్యే పట్నం

**కొడంగల్,జనవరి27(ప్రజా మంటలు) :** ఎంపీ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్లను అమ్మకోవడానికి తాపత్రయ పడుతున్నారని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్ అభివృద్ధిపై రేవంత్ రెడ్డికి, నరెందర్ రెడ్డి సవాల్ విసిరారు. అభివృద్ధిపై ఏ గ్రామానికైనా చర్చకు రావాలన్నారు. తొమ్మిది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి కొడంగల్ కు రేవంత్ చేసిందేమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఎక్కడినుంచి పోటీ చేస్తాడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. కొడంగల్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులిచ్చి అభివృద్ధి చేస్తున్నారని నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఏడుపాయల జాతరకు 2కోట్లు మంజూరు

**మెదక్,జనవరి27(ప్రజా మంటలు) :** జిల్లాలోని ఏడుపాయల వన దుర్గమాత జాతర నిర్వహణకు ప్రభుత్వం రూ. రెండు కోట్లు మంజూరు చేసింది. భక్తులకు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి రూ. రెండు కోట్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతరగా ఏడుపాయల జాతర జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ పండుగలు, జాతరలు వైభవంగా జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయులే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని అన్నారు.

## స్కౌట్స్ నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,జనవరి27(ప్రజా మంటలు) :** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నియమితులయ్యారు. ఈ మేరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ కౌషిక్ అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్సీ కవిత నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఏడాది కాలం పాటు సేవలందించనున్నారు.2015 నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత సేవలందిస్తూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో దేశవ్యాప్తంగా విద్యార్థుల భాగస్వామ్యం మరింతగా పెరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## జమున మృతికి మా అసోసియేషన్ సంతాపం

**హైదరాబాద్,జనవరి27(ప్రజా మంటలు) :** నటి జమున మరణం తీరని లోటని మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి అన్నారు. మహా నటులతో కలిసి ఆమె నటించారన్నారు. పుట్టినిల్లు సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారని చెప్పారు. మహానటులకు మరణం ఉండదని కొనియాడారు. జమున ఒక లెజెండ్ అన్నారు. అయితే ప్రస్తుతం మా ప్రెసిడెంట్ విష్ణు అందుబాటులో లేరని.. జమున అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చేయాలని కోరుతున్నామని చెప్పారు. మధ్యాహ్నం 2 గంటలకు జమున పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఫిలిం ఛాంబర్ కు తరలిస్తారని చెప్పారు. అక్కడే 4 గంటల వరకు జమున భౌతికకాయాన్ని ఉంచుతామన్నారు. ఆ తర్వాత సాయంత్రం 5గంటలకు మహాప్రస్థానంలో జమున అంత్యక్రియలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. జమున కుమార్తె స్రవంతి ఆమె అంత్యక్రియలు పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు.

## 29 బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ

**ఎంపిలకు దిశానిర్దేశం చేయనున్న కెసిఆర్**

**హైదరాబాద్,జనవరి27(ప్రజా మంటలు) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈ నెల 29న జరుగనుంది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రభగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన సమావేశం జరుగనుంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఉభయసభల్లో చర్చించబోయే అంశాలు, పార్టీ తరఫున అనుసరించ వలసిన వ్యూహంపై చర్చించనున్నారు. ప్రధానంగా జిఎస్టీ తగ్గింపులు, విబజన సమస్యలు, కృష్ణా జలాల్లో వాటా తదితర అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఏఉఉభయ సభల్లో ప్రభుత్వాన్ని నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేయనున్నారు.

## బిఆర్ఎస్ బలోపేతంతో బిజెపికి చెమటలు: జీవన్ రెడ్డి

**నిజామాబాద్,జనవరి27(ప్రజా మంటలు) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తామని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. రానున్న కాలంలో బిజెపికి స్థానం లేకుండా చేస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం చేస్తున్న కృషికి అనుగుణంగా ముందుకు సాగి పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళతామన్నారు.రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దూకుడుగా పనిచేస్తామని అన్నారు. బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ వల్ల జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు. అలాగే పసుపుబోర్డు పేరుతో గెలిచిన అర్వింద్ రైతులను మోసం చేశారని అన్నారు. దేశ ప్రజల ఆకాంక్ష మేరకే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని, పార్టీ ప్రారంభించిన అనతికాలంలోనే దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతగాని తనం వల్లే దేశంలో చీకట్లు అలుముకున్నాయని, ఆ చీకట్లను తొలగించి వెలుగులు ప్రసరింపజేసే సత్తా సీఎం కేసీఆర్‌కే సాధ్యమని పేర్కొన్నారు.

# పాత్రలో పరకాయ ప్రవేశం చేసే జమున

## సత్యభామగా ఆమె తప్ప మరెవరూ మెప్పించలేదు




తెలుగింటి సత్యభామగా గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటి జమున (86) ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు. ఆమె ఏ పాత్ర వేసినా అందులో ఇమిడి పోయేవారు. 'అంతా మనవాళ్లే' సినిమాతో ఆమె కెరీర్ మలుపుతిరిగింది. నిరుపేదలు, మా గోపీ, బంగారుపాప సినిమాలు ఆమెకు మంచిపేరు తీసుకొచ్చాయి. మిస్సమ్మ సినిమాలో ఆమె నటన అందరినీ ఆకట్టుకున్నది. అలాగే గుండమ్మ కథ,శ్రీకృష్ణ తులాభారం, మంగమ్మ శపథం, కలెక్టర్ జానకి వంటి సినిమాల్లో అద్భుత నటనను ప్రదర్శించారు. పాత్రలో పరకాయప్రవేశం చేసి నటించేవారు. ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, జగ్గయ్య వంటి అలనాటి అగ్రహీరోల సరసన నాయికగా నటించినప్పటికీ.. ఆమెకు బాగా పేరు తెచ్చింది మాత్రం సత్యభామ క్యారెక్టరే. ఆ పాత్రలో ఆమెను తప్ప ఇంకెవరినీ ఊహించుకోలేమన్నట్టుగా జీవించిపోయారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో మొత్తం 198 సినిమాల్లో ఆమె నటించారు. ఇందులో తెలుగులో 145 సినిమాలు ఉండగా, తమిళం 20, కన్నడం 7, హిందీలో 10 చిత్రాల చొప్పున ఉన్నాయి. 1959 నుంచి సావిత్రితోపాటే స్వర్ణయుంగం చూసిన జమున.. తెనాలి రామకృష్ణ, భాగ్యరేఖ, భూకైలాస్, దొంగల్లో దొర, ఇలవేల్పు, ఇల్లరికం, ముద్దుబిడ్డ, చిరంజీవులు, మిస్సమ్మ, మూగమనసులు, శ్రీకృష్ణ తులాభారం, రాముడు-భీముడు, తోడు-నీడ, రాము, లేతమనసులు, పూలరంగడు, ఉండమ్మా బొట్టు పెడతా, గులేబకావళి కథ, బొబ్బిలియుద్ధం, మంచి మనిషి సినిమాల్లో ఆమెకు మంచి పేరువచ్చింది. 1964లో విడుదలైన మూగ మనసులు సినిమాలకు గాను ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్నారు. 1968లో మరోసారి ఉత్తమ సహాయ నటిగా ఎంపికయ్యారు. మిలాన్ చిత్రంలో గౌరీ పాత్రకు బాలీవుడ్ ఫిల్మ్‌ఫేర్ లభించింది. 2008లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్నారు.

# సావిత్రితో ముందునుంచే పరిచయం

## అందుకే జమున అక్కా అని పిలిచేది



సావిత్రికి సమకాలికురాలు అయిన జమున అందచందాలకు ఆ రోజుల్లో వీరాభిమానులు కాని యువతరం లేనే లేరు. ఆమె అందాలరూపాన్నే ఊహించుకొనే అభిమానులు ఎందరో. క్లాసిక్ చిత్రాల మేటి కథానాయికగా ఆ నవ్వుల ముద్రారూపాన్ని మర్చిపోవడం అంత తేలిక కాదు. సత్యభామగా తెరపై ఆమె అభినయించిన తీరు అనితరసాధ్యం. ఆమె ఎందరో నవతరం హీరోలకు జీవితాన్నిచ్చారని కూడా చెప్పాలి. తనకంటే చిన్నవయసు హీరోల సరసన నటించి వారికి జీవితాన్నిచ్చిన నటి చాలా అరుదు. గుంటూరు జిల్లా దుగ్గిరాలలో పెరిగారు. అదే సమయంలో సావిత్రి సైతం నాటకాలు వేసేవారు. ఓ సారి అనుకోకుండా దుగ్గిరాలలో సావిత్రి ప్రదర్శన ఇచ్చే సమయంలో జమున వారి ఇంటిలోనే దిగారు. అలా చిత్రసీమకు ముందే సావిత్రిని 'అక్కా' అని పిలుస్తూ సాగారు. సావిత్రి స్ఫూర్తితో జమున సైతం నాటకాల్లో నటించడం మొదలెట్టారు. ఆ సమయంలో ప్రఖ్యాత నటులు జగ్గయ్య వీరిద్దరికీ నాటకాల్లో అవకాశాలు కల్పిస్తూ వాటికి దర్శకత్వం వహించేవారు.యన్టీఆర్- ఏయన్నార్ లకు సరిజోడు అనిపించుకున్న మేటి కథానాయిక జమున. ఉండమ్మా బొట్టు పెడతా చిత్రంలో కృష్ణ సరసన నటించారు. ఆ సినిమాతో కృష్ణకు ఫ్యామిలీ ఆడియెన్స్ లోనూ మంచి గుర్తింపు లభించింది. ఇక స్టార్ డమ్ కోసం దాదాపు పుష్కరకాలంగా తపిస్తోన్న శోభన్ బాబుకు జమునతో నటించిన 'తాసిల్దార్ గారి అమ్మాయి' బిగ్ బ్రేక్ నిచ్చింది. అలాగే హరనాథ్ కు జమునతో నటించిన చిత్రాలే హీరోగా మంచి పేరు సంపాదించి పెట్టాయి. కృష్ణంరాజును రెబల్ స్టార్ గా నిలిపిన 'కటకటాల రుద్రయ్య'లో జమున కృష్ణంరాజుకు జోడీగాను.. అలాగే తల్లిగాను విలక్షణ పాత్రల్లో నటించారు. ఇలా అనేకమంది స్టార్ హీరోస్ కు విజయనాయికగా అలరించారు జమున.



# పెళ్లి పీటలు ఎక్కిన వశిష్ఠ సింహా, హరిప్రియ



కేజీఎఫ్ నటుడు వశిష్ఠ సింహా, పిల్ల జమీందార్ హీరోయిన్ హరిప్రియ పెళ్లి పీటలెక్కారు. కొంతకాలంగా ప్రేమించుకుంటున్న వీరు.. ఇరు కుటుంబాలను ఒప్పించి ఒక్కటైయ్యారు. అతికొద్ది మంది సన్నిహితుల మధ్య మీడియాకు దూరంగా ఈ జంట వివాహం జరిగినట్టు తెలుస్తోంది. వీరి వివాహం మైసూర్‌లో జరిగిందని సమాచారం. అయితే పెళ్లికి హాజరైన కన్నడ హీరో ధనంజయ వారి పెళ్లి ఫొటోలను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశాడు. దీంతో పెళ్లి విషయం బయటికొచ్చింది. వశిష్ఠ, హరిప్రియ జంట తమ పెళ్లి ఫొటోలను ఇప్పటివరకూ పోస్ట్ చేయలేదు. ఇక ఈ జంట నటించిన సినిమాల విషయానికొస్తే.. కన్నడ నటుడై వశిష్ఠ సింహా 'నారప్ప' చిత్రంతో టాలీవుడ్ పరిచమై..'నయీం డైరీస్', 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రాల్లో నటించాడు. 'కేజీయఫ్'లో ఒ కీలక పాత్రలో నటించడంతో ఆయన క్రేజ్ తెచ్చుకున్నాడు. 'పిల్ల జమీందార్' సినిమాలో నాని సరసన హీరోయిన్ గా నటించిన హరిప్రియ మంచి గుర్తింపు తెచ్చుకుంది.'తకిట తకిట' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ఆ తర్వాత 'అబ్బాయి క్లాస్ అమ్మాయి మాస్', 'ఈ వర్షం సాక్షిగా', 'జైసింహా' చిత్రాల్లోనూ నటించింది.

# వీరసింహారెడ్డి కలెక్షన్లు స్లో


## క్రమంగా తగ్గుతున్న వసూళ్లు



నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన తాజా సినిమా వీర సింహారెడ్డి బాక్సాఫీసు వద్ద ప్రభంజనం సృష్టించింది. సంక్రాంతి పండుగకు రిలీజైన ఈ సినిమాను మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని తెరకెక్కించారు. అఖండ సినిమాతో భారీ సక్సెస్ సాధించిన ఆయన అదే ఊపులో వీర సింహారెడ్డితో కూడా హిట్ కొట్టారు. సినిమా విడుదలైన మొదటి వారం భారీ వసూళ్లను సాధించిన ఈ చిత్రం... రెండో వారం కాస్త డల్ అయింది. ముఖ్యంగా జనవరి 26వ తేదీ(హాలీ డే) రోజు కూడా పెద్దగా సినిమా ఆడకపోవడం.. బాలయ్య అభిమానుల్లో కాస్త నిరాశ కల్గించింది. మొదటివారం కంటే రెండో వారంలో భారీగానే వసూళ్లు తగ్గిపోగా.. 26వ తేదీ రోజు పెరుగుతాయని అందరూ భావించారు. హాలీ డే కావడం వల్ల సినిమాను ఎక్కువ మంది చూస్తారేమో అనుకున్నారు. కానీ ఆరోజు కూడా వసూళ్లు ఎక్కువగా పెరగలేకపోయాయి. మొత్తం పదిహేను రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి వీర సింహారెడ్డి 65.16 కోట్ల బిజినెస్ చేసింది. కర్ణాటకతో పాటు దేశంలోని మిగతా ప్రాంతాల్లో 4.78 కోట్ల రూపాయల వసూళ్లను సాధించింది. ఓవర్సీస్ లో 5.78 కోట్లు రాబట్టగా... ప్రపంచ వ్యాప్తంగా రూ.75.68 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. కానీ 15వ రోజు మాత్రం కేవలం రూ. 26 లక్షల వసూళ్లను మాత్రమే రాబట్టుకోగల్గింది. 15 రోజల్లో ఈ సినిమా నైజాంలో రూ.16.80 కోట్లు సీడెడ్ లో రూ.16.25 కోట్లు ఉత్తరాంధ్రలో రూ.8.51 కోట్లు తూర్పు గోదావరిలో రూ.5.53 కోట్లు పశ్చిమ గోదావరిలో రూ..15 కోట్లు గుంటూరులో రూ.6.32 కోట్లు కృష్ణాలో రూ.4.66 కోట్లు నెల్లూరులో రూ.2.94 కోట్లతో కలిపి రూ.. 65.16 కోట్ల షేర్ రూ. 105.50 కోట్లు గ్రాస్ వసూలు అయింది. బాలయ్య బాబు గోపీచంద్ కలయికలో వచ్చిన వీర సింహారెడ్డి సినిమా అంచనాలకు అనుగుణంగానే ప్రపంచ వ్యాప్తంగా రూ.73 కోట్ల మేర బిజినెస్ జరిగినట్లు ట్రేడ్ వర్గాలు ప్రకటించాయి. దీంతో బ్రేక్ ఈవెన్ టార్గెట్ రూ.74 కోట్లుగా నమోదు అయింది. ఇక 15 రోజుల్లో ఇందుకు మొత్తంగా 75.68 కోట్లు వచ్చాయి. అంటే ఈ చిత్రానికి హిట్ స్టేటస్ తో పాటు రూ. 1.60 కోట్ల లాబాలు కూడా వచ్చాయి.

# జవాన్ ఫెయిల్యూర్..

## మళ్లీ సాహసం చేయని బివిఎస్ రవి




మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా రైటర్ బీవీఎస్ రవి రూపొందించిన యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'. హీరోయిన్ స్నేహ భర్త ప్రసన్న విలన్‌గా నటించిన ఈ మూవీని దిల్ రాజు పర్యవేక్షణలో కృష్ణ నిర్మించారు. బీవీఎస్ రవి భారీ అంచరనాలు పెట్టుకున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ ప్లాప్ గా నిలిచి దర్శకుడిగా అతనికి బిగ్ షాక్ ఇచ్చింది. రచయితగా కెరీర్ ప్రారంబించిన బీవీఎస్ రవి ఆ తరువాత గోపీచంద్ హీరోగా తెరకెక్కిన 'వాంటెడ్'తో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ మూవీ బిగ్ షాక్ ఇచ్చింది. దీంతో మళ్లీ మెగా ఫోన్ పట్టడానికి ఏళ్లు పట్టింది. కొన్నేళ్ల విరామం తరువాత 'జవాన్'తో దర్శకుడుగా ట్రాక్ మార్చాలని ప్రయత్నించినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ఇది కూడా ప్లాప్ కావడంతో గత కొంత కాలంగా బీవీఎస్ రవి రచయితగానే కొనసాగుతున్నారు. చాలా మంది స్టార్స్ తో రచయితగా సినిమాలు చేస్తున్నా మెగా ఫోన్ పట్టే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. రచయితగా కొనసాగుతున్నాడు. అయితే తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ కు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాత్రం 'జవాన్' ఫెయిల్యూర్ వెనకున్న అసలు రహస్యాన్ని బయటపెట్టి షాకిచ్చాడు. ఈ మూవీ ప్లాప్ పై గత కొంత కాలంగా మౌనం వహిస్తూ వస్తున్న బీవీఎస్ రవి తాజాగా మౌనం వీడి అసలు రహస్యం బయటపెట్టడం గమనార్హం. ఫ్యామిలీ మూవీస్ మీద పట్టున్న దిల్రాజు ఈ మూవీ విఘయంలో జడ్జిమెంట్ చేయలేకపోయాడు. తన అనుభవ లేమితో సినిమా ఫస్ట్ కాపీ చూసిన దిల్రాజు తనకు నచ్చినట్టుగా మార్చేశాడు. ఇక అదే సమయంలో 'ధృవ' రిలీజ్ వుండటం ఆ సినిమాకు మా సినిమాకు దగ్గరి పోలికలు వుండటంతో సాయిధరమ్ తేజ్ దానికి ముందు వెళ్లడం మంచిదికాదన్నాడు. నాకు ఫ్యామిలీ ముఖ్యం అని చెప్పడంతో చేసేది లేక ఆలస్యంగా రిలీజ్ చేశాం. అదే మాకు ప్రధాన మైనస్ గా మారిందన్నాడు. ఇక 'వాంటెడ్' నాటి సంగతుల్ని వివరిస్తూ ఆ మూవీ సమయంలో తనకు దర్శకుడిగా అనుభవం లేదని అదే ఆ సినిమాకు ప్రధాన మైనస గా మారిందన్నాడు. 'థాంక్యూ' కథ మా ఫ్యామిలీలో పుట్టిన కథ. దాన్ని డెవలప్ చేశాను. శ్రీనివాస కల్యాణం' సక్సెస్ అయి వుంటే 'థాంక్యూ' తనే చేసేవాడని తెలిపాడు. ఆ కారణం వల్లనే ఈ ప్రాజెక్ట్ విక్రమ్ కుమార్ వద్దకు వెళ్లిందని చెప్పుకొచ్చాడు. దర్శకుడిగా అల్లు అరవింద్ తకు ఓ ఆఫర్ ఇచ్చారట అడ్వాన్స్ కూడా ఇచ్చారట. ఆ అడ్వాన్స్ వల్లే తనకు అన్ స్టాపబుల్ పనులు అప్పగించారని చెప్పుకొచ్చాడు బీవీఎస్ రవి.

# సెల్ఫీలో విసిగించిన అభిమాని

## ఫోన్ తీసి విసిరేసిన రణ్‌బీర్

తమకిష్టమైన హీరో హీరోయిన్లు నటీనటులు కనపడితే ఫ్యాన్స్ అత్యుత్సాహం చూపించడం అదే సమయంలో వారి ప్రవర్తన వల్ల సదరు స్టార్స్ విసుగు చెందటం చాలా సందర్భాల్లో చూస్తూనే ఉంటాం. వాటికి సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. దీంతో వారు విమర్శలకు గురౌతుంటారు. అయితే తాజాగా ఇలాంటి సంఘటనే ఒకటి జరిగింది. బాలీవుడ్ చాక్లెట్ బాయ్ రణ్బీర్ కపూర్ ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. ఆయన కనపడితే చాలు ఫ్యాన్స్ ఆయన్ను చుట్టుముడుతుంటారు. అయితే తాజాగా ఆయన ఒక అభిమాని ప్రవర్తన కారణంగా విసుగు చెందారు. అతని మొబైల్ ఫోన్ను లాక్కొని విసిరేశారు. ఓ పబ్లిక్ ప్లేస్‌లో రణ్‌బీర్ ఉండగా.. ఆయనతో కలిసి సెల్ఫీ దిగేందుకు ఓ అభిమాని ప్రయత్నించాడు. అయితే మొదట బాగానే ఫొటోలు దిగిన రణ్బీర్ ఆ తర్వాత సహనం కోల్పోయాడు. ఎందుకంటే సదరు ఫ్యాన్స్.. ఫొటో దిగే సమయంలో ఆ పిక్ సరిగ్గా వచ్చినట్టు లేదు. దీంతో అతడు రణ్బీర్ను వెళ్లనివ్వకుండా మళ్లీ సెల్ఫీ దిగేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే సహనం కోల్పోయిన రణ్బీర్.. ఆ వ్యక్తి నుంచి ఫోన్ లాక్కొని విసిరేశాడు. ఈ దృశ్యాలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో అది కాంట్రవర్సీగా మారింది. కొంతమంది నెటిజన్లు రణ్బీర్ ప్రవర్తనను తప్పుబడుతున్నారు. అలా చేయడం సరికాదని అంటున్నారు. కాగా రణ్బీర్ తన భార్యతో కలిసి నటించిన 'బ్రహ్మాస్త్రం'తో సూపర్ హిట్టు అందుకున్నారు. ప్రస్తుతం రెండో పార్ట్ కోసం సిద్ధమవుతున్నారు. అలాగే



ఇటీవలే ఆయన హీరోయిన్ శ్రద్ధా కపూర్తో కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ తూ ఝూఠీ.. మై మక్కార్ ట్రైలర్ విడుదలైంది. దర్శకుడు లవ్ రంజన్ తెరకెకిస్తోన్న ఈ సినిమా హోలీ పండగ సందర్భంగా మార్చి 8న విడుదలవుతోంది. ఆకట్టుకునే దృశ్యాలు హీరోహీరోయిన్ల మధ్య సరదాగా నడిచే రొమాన్స్ నవ్వు తెప్పించే సంభాషణలతో ట్రైలర్ కళ్లకు ఇంపుగా ఉంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com